అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :36 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ శనివారం- 08 - నవంబర్- 2025

## డాలర్ దెబ్బకు ఇండిగో విలవిల... సంస్థ నుంచి సహ వ్యవస్థాపకుడి నిష్క్రమణ!

త్రైమాసికంలో నష్టాలు ప్రకటించిన

ఇండిగో ఎయిర్‌లైన్స్

డాలర్‌తో రూపాయి పతనం వల్లే

రూ. 2,892 కోట్ల ఫారెక్స్ నష్టం

సంస్థ నుంచి దాదాపుగా వైదొలిగిన సహ

వ్యవస్థాపకుడు రాకేశ్ గంగ్వాల్



## 116 ఏళ్ల వృద్ధురాలి ఆరోగ్య రహస్యం వ్యాయామం కాదట...!

ప్రపంచంలోనే అత్యంత వృద్ధురాలిగా 116 ఏళ్ల ఎథెల్ క్యాటర్‌హామ్

వాదనలకు దూరంగా ఉండటమే తన దీర్ఘాయువు రహస్యమన్న వృద్ధురాలు

18 ఏళ్ల వయసులో భారత్‌లో ఆయాగా పనిచేసిన ఎథెల్

రెండు ప్రపంచ యుద్ధాలు, 27 మంది ప్రధానుల పాలన చూసిన అరుదైన వ్యక్తి

ఒత్తిడి తగ్గించుకుంటే ఆయుష్షు పెరుగుతుందని శాస్త్రీయంగానూ రుజువు

111 ఏళ్ల వయసులో కరోనా మహమ్మారిని కూడా జయించారు



ప్రపంచంలోనే అత్యంత వృద్ధురాలిగా గిన్నిస్ రికార్డుకెక్కిన 116 ఏళ్ల ఎథెల్ క్యాటర్‌హామ్, తన సుదీర్ఘ జీవిత రహస్యాన్ని వెల్లడించారు. ఆమె చెప్పిన రహస్యం వ్యాయామమో, కఠినమైన ఆహార నియమాలో కాదు. ఎవరితోనూ వాదించకుండా, మనసుకు నచ్చిన పనులు చేసుకుంటూ ప్రశాంతంగా జీవించడమే మిగతా..2లో

## 150 సంవత్సరాల స్ఫూర్తికి నా వందనం" అంటూ జగన్ ట్వీట్



స్వాతంత్ర్య సమరయోధుల్లో ఐక్యత రగిలించిన గీతమన్న జగన్

భావతరాల కోసం కలిసి పనిచేద్దామని ప్రజలకు పిలుపు

అమరావతి : జాతీయ గేయం 'వందేమాతరం' రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వైసీపీ అధినేత జగన్ స్పందించారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన 'ఎక్స్' వేదికగా ఒక ట్వీట్ చేశారు. "150 సంవత్సరాల స్ఫూర్తికి నా వందనం" అంటూ జాతీయ గేయానికి నీరాజనాలర్పించారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన ఈ పవిత్ర గీతం మన స్వాతంత్ర్య సమరయోధుల్లో గొప్ప ఐక్యతా భావాన్ని రగిలించిందని జగన్ తన పోస్టులో పేర్కొన్నారు. ఆ స్ఫూర్తే మనందరికీ ఆదర్శమని తెలిపారు. అదే స్ఫూర్తితో మన భవిష్యత్ తరాల కోసం, మిగతా..2లో

# ప్రజల చేతిలో పల్లె రహదారుల సమాచారం

- అధికారులతో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమీక్ష
- త్వరలో జియో రూరల్ రోడ్ మేనేజ్‌మెంట్ సిస్టం' తీసుకొస్తామని వెల్లడి
- "రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామీణ రహదారులన్నింటినీ జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టంకు అనుసంధానించే ప్రక్రియను వేగవంతం చేయాలి.



అమరావతి : ప్రజలకు నాణ్యతతో కూడిన స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, గుంతలు లేని రహదారులు అందుబాటులో ఉంచాలన్నదే తన ముందున్న ప్రధాన లక్ష్యమని పవన్ కల్యాణ్? వెల్లడించారు. తన ప్రతి అడుగూ ఆ దిశగానే ఉంటాయని తెలిపారు. జల్ జీవన్ మిషన్, పల్లె పండగ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పక్కాగా పాటించాలని పవన్ కల్యాణ్? స్పష్టం చేశారు. పల్లె రోడ్ల సమాచారం ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో త్వరలో సరికొత్త సాంకేతికతను ఆవిష్కరించబోతున్నట్టు తెలిపారు. 'జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టం' ద్వారా గ్రామీణ రోడ్ల పూర్తి సమాచారాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకునే సాంకేతికతను అందుబాటులోకి తీసుకురానున్నట్టు తెలిపారు. సాస్కీ నిధుల సాయంతో పల్లె పండగ 2.0ని ప్రారంభించేందుకు మిగతా..2లో

## శ్రీ చరణి ఇచ్చిన జెర్సీని ఆప్యాయంగా స్వీకరించిన సీఎం చంద్రబాబు...

- ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన క్రికెటర్ శ్రీ చరణి
- సీఎంకు టీమిండియా సంతకాలతో కూడిన జెర్సీ బహూకరణ
- భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సీఎం ఆకాంక్ష
- శ్రీ చరణిని అభినందించిన మంత్రి నారా లోకేశ్
- తెలుగమ్మాయికి భారీ ప్రోత్సాహకం ప్రకటించిన ప్రభుత్వం
- గ్రూప్-1 ఉద్యోగంతో పాటు రూ.2.5 కోట్ల నజరానా

అమరావతి : ఐసీసీ మహిళల ప్రపంచకప్ గెలిచిన భారత క్రికెట్ జట్టు సభ్యురాలు, తెలుగమ్మాయి శ్రీ చరణి ముఖ్యమంత్రి చంద్రబాబును నేడు మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా తనతో పాటు సహచర క్రీడాకారులు సంతకాలు చేసిన టీమిండియా జెర్సీని ఆమె ముఖ్యమంత్రికి బహూకరించింది. శ్రీ చరణి అభిమానంతో ఇచ్చిన ఆ జెర్సీని సీఎం చంద్రబాబు ఆప్యాయంగా స్వీకరించారు. శుక్రవారం అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు. శ్రీ చరణికి ఆయన పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ



సందర్భంగా శ్రీ చరణిని, మహిళా క్రికెట్ జట్టును ముఖ్యమంత్రి మిగతా..2లో

## ఎన్నికల చోరీల ద్వారా మోదీ ప్రధాని అయ్యారు...



2లో..

- మోదీ ఎన్నికలు దొంగిలించి ప్రధాని అయ్యారని రాహుల్ సంచలన ఆరోపణ
- ఈ నిజాన్ని దేశ యువతకు ఆధారాలతో వివరిస్తానని ప్రకటన
- నకిలీ ఓట్లు, నకిలీ ఫొటోలతో బీజేపీ మోసాలకు పాల్పడుతోందని విమర్శ
- ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పందించడం లేదని ఆక్షేపణ
- మోదీ, అమిత్ షా, ఈసీ కలిసి రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని వ్యాఖ్య

## లాలూ, సోనియాకు కుమారుల భవిష్యత్ గురించే ఆలోచన

- ఆ గుర్తులపై నొక్కకపోతే జంగిల్ రాజ్ తిరిగి వస్తుందని హెచ్చరిక
- ప్రధాని మోదీ నేతృత్వంలో నక్సల్ రహిత భారత్ వైపు అడుగులు వేస్తున్నామని చెప్పారు.
- ఆయన పార్టీ సనాతన ధర్మాన్ని వ్యతిరేకించడంతో పాటు రామ మందిర నిర్మాణాన్ని అడ్డుకుంది."



ఢిల్లీ : బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి తప్పకుండా ఘన విజయం సాధిస్తుందని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. నవంబర్? 11న జరిగే పోలింగ్?లో కమలం లేదా బాణం గుర్తుపై నొక్కకపోతే జంగిల్ రాజ్? తిరిగి వస్తుందని హెచ్చరించారు. ప్రధాని మోదీ నేతృత్వంలో నక్సల్? రహిత భారత్ వైపు అడుగులు వేస్తున్నామని చెప్పారు. నక్సల్? ప్రభావిత ప్రాంతాలైన జమయీ సహా అనేక ప్రాంతాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని గుర్తు చేశారు. జమయీ, భగల్‌పుర్‌లో మిగతా..2లో

## రూ.లక్ష కోట్లకు ఎన్ని సున్నాలు ఉంటాయో కూడా ఆర్జేడీ నేతలకు తెలియదు

- బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మహాగఠ్‌బంధన్‌కు ఘోర ఓటమి తప్పదని ప్రధాని మోదీ జోస్యం
- పాయింట్ బ్లాంక్‌లో గన్ పెట్టి సీఎం పదవిని లాలు పార్టీ తస్కరించిందని ప్రధాని ఆరోపించారు.
- కూటమికి సారథ్యం వహిస్తున్న మూడు దశాబ్దాలకుపైగా తాను గెలవని స్థానాలను కాంగ్రెస్‌కు కేటాయించిందన్నారు.



2లో

ఢిల్లీ : ఆర్జేడీ నేతలకు లక్ష కోట్లలో ఎన్ని సున్నాలు ఉంటాయో కూడా తెలియదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మహాగఠ్‌బంధన్‌కు ఘోర ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. కూటమికి సారథ్యం వహిస్తున్న మూడు దశాబ్దాలకుపైగా తాను గెలవని స్థానాలను కాంగ్రెస్‌కు కేటాయించిందన్నారు. పాయింట్ బ్లాంక్‌లో గన్ పెట్టి సీఎం పదవిని లాలు పార్టీ తస్కరించిందని ప్రధాని ఆరోపించారు. బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఔరంగాబాద్ సభలో పాల్గొన్న ప్రధాని మోదీ, కాంగ్రెస్, ఆర్జేడీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

# చేసింది చెప్పుకోలేం... అదే మన బలహీనత!:

కళ్యాణదుర్గంలో 'ఉత్తమ కార్యకర్తల సమావేశం'

హాజరైన లోకేశ్...

కార్యకర్తలకు దిశానిర్దేశం

చేసింది చెప్పుకోకపోవడం వల్లే గతంలో ఓడిపోయామన్న లోకేశ్

పనిచేసే కార్యకర్తలను జల్లెడబట్టి నామినేటెడ్ పదవులు ఇస్తామని వెల్లడి

వైసీపీ శవరాజకీయాలు, ఫేక్ ప్రచారాలపై తీవ్ర విమర్శలు

అమరావతి : గత 16 నెలల పాలనలో ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, కార్యకర్తలంతా క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకం కావాలని మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అధికారంలోకి వచ్చాక మనం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో నిర్వహించిన 'ఉత్తమ కార్యకర్తల సమావేశం'లో లోకేశ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక కేసులు, దాడులను ఎదుర్కొని పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించి గౌరవించేందుకే ఈ సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

### చేసింది చెప్పుకోకపోవడం వల్లే ఓడిపోయాం

ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, "మన పార్టీలో ఓ జబ్బు ఉంది. మనం చేసిన మంచి పనులను కూడా సరిగా చెప్పుకోలేం. నాతో సహా అందరం ప్రజలకు ఏదో చేయాలనే తపనతో



2లో

పనిచేస్తాం తప్ప, చేసింది ప్రచారం చేసుకోం. గతంలో అనంతపురం జిల్లాకు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కియా మోటార్స్ పరిశ్రమను తెచ్చినా, ఆ విషయాన్ని ప్రజలకు బలంగా చెప్పలేకపోయాం. దాని ఫలితంగానే 2019 ఎన్నికల్లో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. ఈసారి ఆ పొరపాటు పునరావృతం కాకూడదు" అని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.4,000 పింఛను, తల్లికి వందనం, ఉచిత గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను అమలు చేస్తున్నామని, ఒక్క పింఛన్లకే ఏటా రూ.40 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. ఈ విషయాలన్నీ ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని సూచించారు.

### పనిచేసే వారికే పదవులు

పార్టీ కోసం పనిచేసే నిజమైన కార్యకర్తలను గుర్తించి, జల్లెడ పట్టి నామినేటెడ్ పదవులు ఇస్తున్నామని లోకేశ్ భరోసా ఇచ్చారు. "పార్టీ సభ్యత్వం, 'మన టీడీపీ', మిగతా..2లో

## కేటీఆర్, హరీశ్‌పై మంత్రి సీతక్క ఫైర్

- ఓటమి భయంతోనే హరీశ్ రావు ప్రచారం చేస్తున్నారని విమర్శ
- వైన్, మైన్, ల్యాండ్ మాఫియాలతో బీఆర్ఎస్ విధ్వంసం సృష్టించిందని ఆరోపణ
- సొంత చెల్లిని, మాగంటి తల్లిని కేటీఆర్ మోసం చేశారు

హైదరాబాద్: బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావులపై మంత్రి సీతక్క తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారిద్దరి హడావిడి చూస్తుంటే బీఆర్ఎస్‌కు ఓటమి ఖాయమని అర్థమవుతోందని ఆమె ఎద్దేవా చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆమె, కేటీఆర్, హరీశ్ రావుల తీరుపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ తన సొంత చెల్లితో పాటు మాగంటి తల్లిని కూడా మోసం చేశారని సీతక్క ఆరోపించారు. "మాగంటి తల్లి ఆవేదన చూస్తే కేటీఆర్ ఎంత మోసకారో స్పష్టమవుతోంది. 91 ఏళ్ల వృద్ధురాలని కూడా చూడకుండా ఆమెను అవమానపరిచారు. ఈ ఆరోపణలపై కేసీఆర్ సమాధానం చెప్పాలి. కేటీఆర్ తీరును తెలంగాణ మహిళలందరూ గమనించాలి" అని ఆమె కోరారు. అనంతరం హరీశ్ రావుపై



2లో

విమర్శలు గుప్పించారు. "నిశ్శబ్ద విప్లవం అని హరీశ్ రావు ప్రగల్భాలు పలుకుతున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే మాట అన్నారు. కానీ ఆ నిశ్శబ్ద విప్లవమే మిమ్మల్ని నిండా ముంచింది. నిన్నటి వరకు విషాదంలో ఉన్న ఆయన, ఇప్పుడు హడావుడిగా బయటకు వచ్చి ఎందుకు ప్రచారం చేస్తున్నారు? ఓటమి భయంతోనే 24 గంటలు గడవకముందే ప్రచారానికి వచ్చారు" అని సీతక్క విమర్శించారు.

మొదటి పేజి తరువాయి

# చేసింది చెప్పుకోలేం... అదే మన బలహీనత!:



'బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారంటీ' వంటి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న వారిని గుర్తిస్తున్నాం. ఇది ఆరంభం మాత్రమే. నామినేటెడ్ పదవుల్లో మొదటి రౌండ్ పూర్తయింది, మరో రౌండ్ ఉంది. ఎవరూ ఆందోళన చెందవద్దు. నేను మర్చిపోయినా, చంద్రబాబు గారు మిమ్మల్ని మర్చిపోరు" అని ఆయన హామీ ఇచ్చారు. అయితే, కొందరు చిన్న చిన్న సమస్యలకు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం సరైన పద్ధతి కాదని, పార్టీ అంతర్గత విషయాలను మనమే పరిష్కరించుకోవాలని హితవు పలికారు. మన పోరాటమంతా రాజకీయ ప్రత్యర్థి వైసీపీతోనే ఉండాలని స్పష్టం చేశారు.

## వైసీపీపై తీవ్ర విమర్శలు

వైసీపీ తీరుపై లోకేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "వైసీపీకి శవరాజకీయాలు వెన్నతో పెట్టిన విద్య. శ్రీకాకుళం గుడి ఘటనలో తొమ్మిది మంది చనిపోతే, ఆ విషాదాన్ని కూడా రాజకీయం చేయాలని చూశారు. 94 ఏళ్ల పాండా వ్యాఖ్యలను ఎడిట్ చేసి ఫేక్ ప్రచారం చేశారు. మన తెలుగు బిడ్డ, క్రికెటర్ శ్రీచరణి విషయంలోనూ కులాన్ని తెరపైకి తెచ్చేందుకు ప్రయత్నించారు. గతంలో 32 మంది కమ్మ డీఎస్పీలకు ప్రమోషన్లు ఇచ్చారని తప్పుడు ప్రచారం చేశారు, కానీ వాస్తవానికి అందులో నలుగురే ఉన్నారని తేలింది. ఇలాంటి ఫేక్ ప్రచారాలను ప్రజల్లో ఎండగట్టాలి" అని పిలుపునిచ్చారు. అధికారం కోల్పోయిన తర్వాత వైసీపీ నేతలు అసెంబ్లీ నుంచి పారిపోయారని, కానీ చంద్రబాబు సింహంలా ఒంటరిగా నిలబడి పోరాడారని గుర్తుచేశారు.

## అధికార గర్వం వద్దు.. ఐక్యంగా పనిచేద్దాం

అధికారం వచ్చిందన్న గర్వం, అహంకారం వద్దని, మంత్రుల నుంచి కార్యకర్తల వరకు అందరూ టీమ్ వర్క్‌గా పనిచేయాలని లోకేశ్ సూచించారు. "గతంలో మనం పడిన కష్టాలను, నాపై పెట్టిన అట్రాసిటీ, మర్డర్ కేసులు, చంద్రబాబు గారిని 53 రోజులు జైల్లో పెట్టిన సంగతి మరువద్దు. ఎర్రబుక్కును ఎగతాళి చేసిన వారి పరిస్థితి ఏమైందో చూశారు. కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు" అని హెచ్చరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి 12 లక్షల కోట్ల అప్పుతో ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థతతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని, ఎన్ని కష్టాలున్నా ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని స్పష్టం చేశారు. కూటమిలోని జనసేన, బీజేపీ కార్యకర్తలతో కలిసికట్టుగా పనిచేయాలని, రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంలో ప్రధాని మోదీ నాయకత్వానికి బేషరతుగా మద్దతిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# 150 సంవత్సరాల స్ఫూర్తికి నా వందనం" అంటూ జగన్ ట్వీట్

వారి అభివృద్ధి కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. భారత స్వాతంత్ర్యోద్యమంలో 'వందేమాతరం' ఒక శక్తిమంతమైన రణనినాదంగా నిలిచింది. ప్రముఖ రచయిత బంకించంద్ర ఛటర్జీ 1875 నవంబర్ 7న ఈ గీతాన్ని రచించారు. అనంతరం 1882లో ఆయన రాసిన బెంగాలీ నవల 'ఆనందమఠ్'లో దీనిని తొలిసారిగా ప్రచురించారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ఈ గీతాన్ని జాతీయ గేయంగా అధికారికంగా ప్రకటించారు.

# కేటీఆర్, హరీశ్‌పై మంత్రి సీతక్క ఫైర్

ఓటమి తప్పదని తెలిసి వాస్తవాలు దాచిపెట్టి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై కూడా సీతక్క తీవ్ర విమర్శలు చేశారు. "తెలంగాణలో వైన్, మైన్, ల్యాండ్, శాండ్ మాఫియాలతో మీరు విధ్వంసకర పాలన సాగించారు. అందుకే గత ఎన్నికల్లో ప్రజలు మీకు తగిన గుణపాఠం చెప్పారు. పదేళ్లలో కనీసం ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వని దుష్ట పాలన కేసీఆర్‌ది. మీరు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని విడిపిస్తోంది" అని అన్నారు. తమ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం వంటి పథకాలతో ప్రజల సమస్యలను పరిష్కరిస్తోందని తెలిపారు. హైదరాబాద్‌లో కనీస మౌలిక వసతులు కల్పించకుండా నగరాన్ని ముంచింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆమె ఆరోపించారు.

# శ్రీ చరణి ఇచ్చిన జెర్సీని ఆప్యాయంగా స్వీకరించిన సీఎం చంద్రబాబు...

చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. ప్రపంచకప్ గెలిచి భారత మహిళల సత్తాను ప్రపంచానికి చాటి చెప్పారని ప్రశంసించారు. ఎందరో యువ క్రీడాకారిణులకు శ్రీ చరణి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి దేశానికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ తరఫున ఓ వీణ బొమ్మను జ్ఞాపికగా బహూకరించారు. ఈ క్రమంలో, తనకు మద్దతుగా నిలిచినందుకు శ్రీ చరణి ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ కూడా పాల్గొన్నారు. అంతకుముందు, గన్నవరం విమానాశ్రయంలో శ్రీ చరణికి ఘన స్వాగతం లభించింది. మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) అధ్యక్షుడు కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఆమెకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. వారంతా ఆమెతో పాటు సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా, శ్రీ చరణి చారిత్రక విజయానికి గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు భారీ ప్రోత్సాహకాలను ప్రకటించారు. ఆమెకు రూ.2.5 కోట్ల నగదు బహుమతిని అందజేయనున్నట్టు తెలిపారు. దీంతో పాటు కడపలో ఇల్లు నిర్మించుకునేందుకు వెయ్యి చదరపు గజాల స్థలాన్ని కేటాయిస్తున్నామని, గ్రూప్-1 స్థాయి ప్రభుత్వ ఉద్యోగాన్ని కూడా కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చారు.

# 116 ఏళ్ల వృద్ధురాలి ఆరోగ్య రహస్యం వ్యాయామం కాదట...!

తన ఆరోగ్యానికి, దీర్ఘాయువుకు మూలమని ఆమె తెలిపారు. "నేను ఎవరితోనూ వాదించను. వాళ్లు చెప్పేది వింటాను, కానీ నాకు నచ్చినట్టే చేస్తాను" అని ఆమె అసోసియేటెడ్ ప్రెస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నవ్వుతూ చెప్పారు. 1909 ఆగస్టు 21న ఇంగ్లండ్‌లోని హాంప్‌షైర్‌లో జన్మించిన ఎథెల్ క్యాటర్‌హామ్‌ను, ఈ ఏడాది (2025) ఆరంభంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అధికారికంగా ప్రపంచంలోనే జీవించి ఉన్న అత్యంత వృద్ధురాలిగా గుర్తించింది. బ్రెజిల్‌కు చెందిన రికార్డు హోల్డర్ ఇనా కనబరో మరణం తర్వాత ఈ గౌరవం ఆమెకు దక్కింది. ప్రస్తుతం సర్రేలోని ఓ కేర్ హోమ్‌లో నివసిస్తున్న ఆమె, ఓపికగా ఉండటం, మార్పులను స్వీకరించడం, మితంగా జీవించడం తన జీవన విధానమని పేర్కొన్నారు. ఎథెల్ జీవితం ఎన్నో సాహసాలతో, మలుపులతో నిండి ఉంది. కేవలం 18 ఏళ్ల వయసులోనే తన గ్రామాన్ని విడిచిపెట్టి, 1927లో భారతదేశంలో ముగ్గురు పిల్లలకు ఆయాగా పనిచేశారు. ఆ రోజుల్లో ఒక మహిళ ఒంటరిగా ఇంత దూరం ప్రయాణించడం చాలా అరుదు. ఆ తర్వాత ఆమె బ్రిటిష్ ఆర్మీ మేజర్ నార్మన్ క్యాటర్‌హామ్‌ను వివాహం చేసుకుని హాంకాంగ్, జిబ్రాల్టర్‌లలో నివసించారు. అక్కడ స్థానిక పిల్లలకు ఇంగ్లీష్, ఇతర కళలు నేర్పించేందుకు ఒక నర్సరీ కూడా నడిపారు. వీరిద్దరికీ ఇద్దరు కుమార్తెలు జన్మించగా, కాలక్రమేణా వారు మరణించారు. 1976లో భర్త కూడా కన్నుమూశారు. ప్రస్తుతం ఆమెకు ముగ్గురు మనవళ్లు, ఐదుగురు మునిమనవళ్లు ఉన్నారు. రెండు ప్రపంచ యుద్ధాలు, బ్రిటన్‌ను ఏలిన ఆరుగురు రాజులు, 27 మంది ప్రధానమంత్రుల పాలనను ఆమె కళ్లారా చూశారు. చేతిరాత లేఖల కాలం నుంచి నేటి స్మార్ట్‌ఫోన్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగం వరకు జరిగిన సాంకేతిక మార్పులకు ఆమె సజీవ సాక్షి. 111 ఏళ్ల వయసులో కోవిడ్ మహమ్మారిని సైతం ఆమె జయించడం విశేషం. కావాల్సినప్పుడు ప్రశాంతంగా ఉండటం, గందరగోళంలోనూ నిబ్బరంగా వ్యవహరించడం వల్ల ఒత్తిడి తగ్గి ఆయుష్షు పెరుగుతుందని ఆమె నమ్ముతారు. ఈ విషయాన్ని ఆధునిక శాస్త్రవేత్తలు కూడా అంగీకరిస్తున్నారు. దీర్ఘకాలిక ఒత్తిడి గుండె జబ్బులు, మధుమేహం వంటి వ్యాధులకు దారితీస్తుందని 2021లో యేల్ యూనివర్సిటీ అధ్యయనం తేల్చింది. ఎథెల్ జీవిత సందేశం ఒక్కటే... మానసిక ప్రశాంతత, సంతోషమే దీర్ఘాయువుకు అసలైన పునాదులు.

# జూబ్లీహిల్స్ లో ఎగిరేది కాంగ్రెస్ జెండానే

అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చొరవ, అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. తొమ్మిదేళ్లలో బీఆర్ఎస్ హైదరాబాద్ మహా నగరాభివృద్ధిని గాలికొదిలేసిందని విమర్శించారు. కొన్ని ఫ్లైఓవర్లు, అండర్ పాస్ లను చూపించి నగరాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేశామంటూ గొప్పలు చెప్పుకున్నారన్నారు.

## బనకచర్లపై వెనక్కి తగ్గిన ఏపీ... టెండర్లు రద్దు

నగరాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంటే ప్రతిపక్షాలు మాత్రం మాపై దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. తమకు అవకాశమిచ్చిన తెలంగాణ ప్రజల ఆశలు, భావితరాల ఆకాంక్షలే అజెండాగా అత్యంత పారదర్శకతతో కూడిన పాలనను తమ ప్రభుత్వం అందిస్తుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి నిరంతరం పాటు పడుతున్న ఈ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని జూబ్లీహిల్స్ ఓటర్లను కోరారు. ప్రతి పక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. స్థానిక సమస్యలపై అవగాహన ఉండి, నిరంతరం నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరం తపించే నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల చేతిలో పల్లె రహదారుల సమాచారం

మొదటి పేజి తరువాయి

సిద్ధంగా ఉండాలని పవన్ కల్యాణ్? ఆదేశించారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పల్లె పండగ 2.0, అడవి తల్లి బాట పనుల పురోగతి, జల్ జీవన్ మిషన్, స్వమిత్వ పథకాలపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి పారుదల శాఖ, ఇంజినీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నిధులు అందుబాటులో ఉన్నా పనుల్లో ఆశించిన స్థాయిలో పురోగతి లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అటవి తల్లిబాట, జల్ జీవన్ మిషన్ పనులు వేగవంతంగా పూర్తి చేసేలా తక్షణం ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ప్రతి పనిని నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేసేలా ఈ ప్రణాళికలు ఉండాలన్నారు. ఈ మేరకు యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సాస్కి నిధులకు అనుమతుల స్టేటస్ గురించి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను ఉప ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఈ అంశంపై తక్షణం ఆర్థిక శాఖతో చర్చించాలని పవన్ ఆదేశించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్? మాట్లాడుతూ "రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామీణ రహదారులన్నింటినీ జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టంకు అనుసంధానించే ప్రక్రియను వేగవంతం చేయాలి. మనం ప్రయాణం చేసే మార్గంలో రోడ్డు ఉందా? లేదా? ఉంటే ఎలా ఉంది? అనే వివరాలు ప్రజల చేతిలో అందుబాటులో ఉండే వ్యవస్థను తీసుకురావాలి. అసలు రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎన్ని రహదారులు ఉన్నాయి? అవి ఎలా ఉన్నాయి? అనే వివరాలు కూడా ప్రతి ఒక్కరికీ తెలియాలి. కొత్త రహదారి నిర్మిస్తే అందుకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులోకి రావాలి" అని సూచించారు. "క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకొని, రహదారులను మెరుగుపరచుకునేలా ఈ టెక్నాలజీ ఉండాలి. ఈ విధంగా జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టంను త్వరితగతిన అభివృద్ధి చేయండి. అధునాతన సాంకేతికత సాయంతో అటువంటి వ్యవస్థకు రూపకల్పన చేయండి. 48 గంటల్లో దీనికి సంబంధించి ఒక స్పష్టమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం కావాలి. ఒక వర్కింగ్ గ్రూప్ రూపొందించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందులో పొందుపరచాలి. ఈ అంశంలో ఆర్టీజీఎస్, ఇంజినీరింగ్ విభాగం అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలి. అడవి తల్లి బాటను పైలెట్ ప్రాజెక్ట్?గా ఎంచుకుని ఈ వ్యవస్థకు అనుసంధానించండి. తద్వారా ఎప్పటికప్పుడు గిరిజన గ్రామాల్లో జరుగుతున్న పనుల పరోగతిని పరిశీలించే అవకాశం ఉంటుంది. ఏ పని చేసినా ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలి అన్నదే ప్రభుత్వ ఉద్దేశం" అని పవన్ కల్యాణ్? అన్నారు. అడవి తల్లిబాట పట్ల



అలసత్వం వద్దు: గిరిజన గ్రామాల్లో చేపట్టిన అడవి తల్లిబాట పనుల్లో ఆశించిన స్థాయిలో పురోగతి కనిపించడం లేదని పవన్ కల్యాణ్? అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని, పక్కా ప్రణాళికతో అన్నింటినీ అధిగమించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పీఎం జన్మన్ పథకం కింద వచ్చే నిధులతోపాటు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం సాయం మొత్తం కలిపి 1,158 కోట్ల రూపాయలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. మొత్తం 761 గిరిజన గ్రామాలను అనుసంధానిస్తూ 662 రహదారులు నిర్మించాలన్న సంకల్పంతో పనులు ప్రారంభించామని తెలిపారు. అడవి తల్లిబాట పనులను వేగవంతం చేయాలని, ఎక్కడైనా అటవీ శాఖతోగాని, ఇంకా ఏదైనా సమస్యలు ఉంటే వాటిని తక్షణం పరిష్కరించుకునేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయికి వెళ్లి పనుల పురోగతిని పరిశీలించాలన్నారు. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు జిల్లా, మన్యం జిల్లాల కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ఏదైనా సమస్య ఉంటే దాన్ని తక్షణం పరిష్కరించి పనులు ముందుకు తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలని పవన్ సూచించారు. పల్లె పండగ 2.0ని పట్టాలెక్కిద్దాం: పల్లె పండగ 2.0 కోసం సాస్కి నిధులు వినియోగించుకోవడంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు ఆర్థిక శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన నిధులు విడుదలయ్యేలా కృషి చేయాలని పవన్ అన్నారు. తక్షణం పల్లె పండగ 2.0ని పట్టాలెక్కించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రూ.2,123 కోట్ల సాస్కి నిధులతో పల్లెల్లో 4007 కిలోమీటర్ల మేర రహదారులు, గోకులాలు, మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, కమిషనర్లు ఈ ప్రక్రియను పర్యవేక్షించాలని అన్నారు. త్వరలో జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై దృష్టి: పల్లెల్లో ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలన్న ప్రధాని మోదీ ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో జల్ జీవన్ మినష్ పనులు ముందుకు తీసుకువెళ్తున్నామని పవన్ అన్నారు. ప్రస్తుతం చిత్తూరు, ప్రకాశం, పల్నాడు, ఉభయ గోదావరి జిల్లాల్లో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల్లో నాణ్యతా ప్రమాణాలు పక్కాగా అమలు చేయాలని, నీటి నాణ్యత పక్కగా ఉండాలని సూచించారు. అదే అందరి ప్రథమ బాధ్యత కావాలన్నారు. నవంబర్ మూడో వారం నుంచి జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై దృష్టి సారించాలని నిర్ణయించామన్న పవన్, 17వ తేదీ తర్వాత క్షేత్ర స్థాయిలో పర్యటించి జల్ జీవన్ మిషన్ పనుల్లో పురోగతి, ఇప్పటికే ప్రజలకు అందుబాటులో ఉన్న నీటి సరఫరా వ్యవస్థల వద్ద నీటి నాణ్యతను స్వయంగా పరిశీలన చేస్తానన్నారు. గ్రామీణ ప్రజలకు అందించే మౌలిక వసతుల్లో రోడ్లు, తాగు నీటికే అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. మార్చినాటికి కోటి మందికి స్వమిత్వ యాజమాన్య హక్కు పత్రాలు: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆస్తులకు యాజమాన్య హక్కులు కల్పించే స్వమిత్వ పథకం ద్వారా వచ్చే మార్చి నాటికి రాష్ట్రవ్యాప్తంగా కోటి మందికి ప్రాపర్టీ కార్డులు అందజేసే విధంగా ముందుకు వెళ్లాలని పవన్ ఆదేశించారు. స్వమిత్వ మొదటి విడత కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే 613 గ్రామాల్లో సర్వే పూర్తి చేసి 5.18 లక్షల మందికి యాజమాన్య పత్రాలు అందించేందుకు సిద్ధం చేసినట్టు అధికారులు తెలిపారు. రెండో విడత మరో 5 వేల 847 గ్రామాల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేసి ఈ నెలాఖరుకి మరో 45.66 లక్షల మందికి వారి యాజమాన్య హక్కు పత్రాలు సిద్ధం చేస్తామన్నారు. డిసెంబర్ నుంచి మూడో విడత ప్రారంభించి మిగిలిన గ్రామాల్లో సర్వే పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు నిర్దేశించామని తెలిపారు. అందుకోసం సర్వే విభాగం గ్రామ సర్వేయర్ల సేవలను పంచాయతీరాజ్ శాఖకు కేటాయించే ఏర్పాటు చేయాలని పవన్ సూచించారు. పంచాయతీరాజ్ శాఖ, సర్వే శాఖతో సమన్వయం చేసుకుంటూ ఈ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్లు స్వమిత్వ సర్వేను నిరంతరం పర్యవేక్షించాలని, క్షేత్ర స్థాయి పర్యటనల్లో భాగంగా స్వమిత్వ పథకం కింద నిర్వహిస్తున్న సర్వేలో ప్రత్యక్షంగా పాల్గొని ప్రజల అభిప్రాయం సేకరిస్తామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన రీ సర్వే, గత ముఖ్యమంత్రి ఫొటోతో ఉన్న పాసు పుస్తకాల కారణంగా ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారని, కూటమి ప్రభుత్వంలో అలాంటి తప్పులకు తావుండదని పవన్ తెలిపారు. రీ సర్వే తర్వాత ఎవరి భూములు వారికి అప్పగిస్తూ ప్రాపర్టీ కార్డులు ఇస్తామని, రాజ ముద్రతో కూడిన కార్డులు అందిస్తామని పవన్ తెలిపారు. ఈ ప్రాపర్టీ కార్డులు వచ్చిన తర్వాత ఆయా స్థలాలు అమ్ముకునేందుకు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కోసం వినియోగించుకునేందుకు అవకాశం లభిస్తుందని అన్నారు.

# లాలూ, సోనియాకు కుమారుల భవిష్యత్ గురించే ఆలోచన

మొదటి పేజి తరువాయి

నిర్వహించిన సభల్లో పాల్గొన్న ఆయన, ఆర్జేడీ, కాంగ్రెస్?పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "మేము గెలిస్తే కొత్త శాఖను ఏర్పాటు చేసి బిహార్?ను వరదలు రాకుండా కాపాడేలా చర్యలు తీసుకుంటాం. అదే లాలూ కుమారుడు గెలిస్తే ఆయన అపహరణ (కిడ్నాప్?) శాఖను తెరుస్తారు. గత 10 ఏళ్లలో మోదీ అనేక రోడ్లు, వంతెనలు, ఇథనాల్?, చక్కెర పరిశ్రమలను తీసుకువచ్చారు. మాకు వచ్చే ఐదేళ్లు అవకాశం ఇస్తే బిహార్?ను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా మారుస్తాం. మళ్లీ ఆ జంగిల్ రాజ్? పాలనను రాష్ట్రంలో అనుమతించకూడదు. బిహార్?లో తొలి దశ ఎన్నికలు గురువారం ముగిశాయి. ఇందులో లాలూ – రాహుల్? పార్టీ తడుచుపెట్టుకుపోతుంది. అలాగే జమయిలో కూడా వారు ఖాతా తెరవకూడదు. జిల్లాలోని నాలుగు సీట్లు ఎన్డీఏ అకౌంట్?లో పడాలి. ఇటీవలె లాలూ కుమారుడిని ఎవరో దేశంలో ఏ ముఖ్యమంత్రి మీకు ఇష్టమని అడిగారు. దీనికి బదులిస్తూ ఆయన డీఎంకే అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్? అన్నారు. ఆయన పార్టీ డీఎంకే బిహారీలను బీడీలతో పోల్చింది. వారంతా బిహారీలను అవమానిస్తూనే ఉంటారు. ఇంకా ఆయన పార్టీ సనాతన ధర్మాన్ని వ్యతిరేకించడంతో పాటు రామ మందిర నిర్మాణాన్ని అడ్డుకుంది."

### అమిత్ షా, కేంద్ర హోం మంత్రి

'లాలూ, సోనియాకు కుమారుల భవిష్యత్? గురించి ఆలోచన'

ప్రతిపక్ష నేతలకు బిహార్ అభివృద్ధిపై ఎలాంటి అజెండా లేదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా శుక్రవారం ఆరోపించారు. ఆర్జేడీ, కాంగ్రెస్? వారి పాలనలో పేద ప్రజల కోసం ఎలాంటి పనులు చేయలేదని విమర్శించారు. లాలూ ప్రసాద్ యాదవ్?, సోనియా గాంధీ వారి కుమారుల భవిష్యత్? గురించి తప్ప బిహార్ అభివృద్ధిపై ఆలోచన చేయరని ఎద్దేవా చేశారు.

### 'అప్పటి ప్రధానికి ఉగ్రవాదంపై ప్రతి స్పందించేందుకు కూడా ధైర్యం లేదు'

"దేశాన్ని సురక్షితంగా ఉంచేందుకు నరేంద్ర మోదీ పనిచేస్తున్నారు. కానీ అంతకుముందు మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ, లాలూ ప్రసాద్? ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రతిరోజు పాకిస్థాన్?ను నుంచి ఉగ్రవాదులు వచ్చి దాడులు చేసేవారు. అప్పటి ప్రధానికి ఉగ్రవాదంపై ప్రతి స్పందించేందుకు కూడా ధైర్యం లేదు. కానీ మా ప్రభుత్వం ఉరి, పుల్వామా దాడులు జరిగినప్పుడు సర్జికల్?, ఎయిర్ స్ట్రైక్?లు నిర్వహించి హెచ్చరించాం. ఇక మూడో సారి పహల్గాం దాడి జరిగిన 22 రోజుల్లో నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాకిస్థాన్?కు గట్టి కౌంటర్? ఇచ్చింది." అని అమిత్? షా అన్నారు.

# రూ.లక్ష కోట్లకు ఎన్ని సున్నాలు ఉంటాయో కూడా ఆర్జేడీ నేతలకు తెలియదు

మొదటి పేజి తరువాయి

నీతీశ్‌కుమార్ ప్రభుత్వం పనిచేయకుండా గత సర్కార్ అడ్డుకుందని విమర్శించారు. నరేంద్ర– నీతీశ్? ట్రాక్ రికార్డ్?పై బిహార్ ప్రజలకు నమ్మకం ఉందనే విషయం తొలి దశ ఎన్నికల్లో రికార్డ్ స్థాయిలో ఓటింగ్?తో అర్థమవుతుందని అభిప్రాయపడ్డారు. సీఎం నీతీశ్ కుమార్? నేతృత్వంలోనే బిహార్?లో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. "మోదీ– నీతీశ్? ట్రాక్? రికార్డులపై బిహార్ ప్రజలకు నమ్మకం ఉంది. నేను హామీ ఇచ్చిన పనులన్నీ పూర్తి చేస్తాను. 500 ఏళ్లుగా అన్యాయానికి గురవుతున్న అయోధ్యలో ఈరోజు రామమందిరం నిర్మాణం పూర్తి అయ్యింది. ఆర్టికల్? 370ను రద్దు చేశాం. బిహార్ గడ్డపై నిలబడి పహల్గాం ఉగ్రదాడి కారకులను శిక్షిస్తామని చెప్పాను. ఆ తర్వాత ఆపరేషన్? సిందూర్?తో ఏం జరిగిందో మీ అందరికీ తెలుసు. ఆర్జేడీ అసత్య వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోంది. ఆ పార్టీ హామీలపై కాంగ్రెస్‌కే నమ్మకం లేదు. అందువల్ల ఆర్జేడీ ఎన్నికల ప్రణాళిక గురించి కాంగ్రెస్ మాట్లాడమే లేదు. మీకు తెలుసా? ఈ 11 ఏళ్లలో సైనిక కుటుంబాలకు ఎన్ని డబ్బులు అందాయో అంచనా వేయగలరా? వన్ ర్యాంక్ వన్ పింఛన్ ద్వారా లక్ష కోట్లు ఇచ్చాం. ఆర్జేడీ నేతలకు ఒకటి తర్వాత ఎన్ని సున్నాలు ఉంటాయో కూడా అర్థంకాదు. కానీ కాంగ్రెస్, ఆర్జేడీ నేతలు రూ.500 కోట్లు మాత్రమే ఇచ్చామని అసత్యాలు చెబుతున్నారు."

నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

'గత 35-40 ఏళ్లలో గెలవని స్థానాలను కాంగ్రెస్?కు కేటాయించింది'

"బిహార్? కాంగ్రెస్? అధ్యక్షుడిని ఆర్జేడీ అవమానించింది. గత 35-40 ఏళ్లలో గెలవని స్థానాలను కాంగ్రెస్?కు కేటాయించింది. పాయింట్ బ్లాంక్‌లో గన్ పెట్టి సీఎం పదవిని లాలు పార్టీ తస్కరించింది. ఇప్పుడు కూడా అనేక స్థానాల్లో కాంగ్రెస్, ఆర్జేడీ పార్టీ పోటీ పడుతున్నాయి. వారి సహచరులు వారే వెన్నుపోటు పొడుస్తున్నారు. అలాంటి వారు మీకు మంచి చేస్తారా? కాంగ్రెస్?, ఆర్జేడీ కేవలం అవమానం, వేధింపులతోనే రాజకీయం చేస్తుంది. కాంగ్రెస్? రాజ కుటుంబం ఛాతి మైయా పూజను డ్రామా అన్నారు. మహా కుంభమేళాను అనవసరమని చెప్పారు. మనం చేసే ప్రతీ పండగలతో వారు ఇబ్బందులకు గురవుతారు. మన విశ్వాసాలను ఈ రాజకుటుంబీకులు అవమానిస్తూనే ఉంటారు. ఇలాంటి వారికి నవంబర్? 11న జరిగే పోలింగ్?లో మీ ఓటుతో గట్టి బదులు చెప్పాలి. ఇప్పటికే కాంగ్రెస్? ఓటమికి కారణాల కోసం వెతుకులాడుతోంది. అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

# డాలర్ దెబ్బకు ఇండిగో విలవిల... సంస్థ నుంచి సహ వ్యవస్థాపకుడి నిష్క్రమణ!

మొదటి పేజి తరువాయి

దేశీయ విమానయాన రంగంలో అగ్రగామిగా ఉన్న ఇండిగో ఎయిర్‌లైన్స్ ప్రస్తుతం రెండు కీలక పరిణామాలతో వార్తల్లో నిలుస్తోంది. తాజాగా ప్రకటించిన త్రైమాసిక ఫలితాల్లో కంపెనీ అనూహ్యంగా నష్టాలను చవిచూడగా, అదే సమయంలో సంస్థ సహ వ్యవస్థాపకుడు రాకేశ్ గంగ్వాల్ తన వాటాలను దాదాపుగా పూర్తిగా విక్రయించి వైదొలిగారు. వివరాల్లోకి వెళితే, ఇండిగో కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం 9.3 శాతం పెరిగి రూ. 18,555 కోట్లకు చేరుకున్నప్పటికీ, సంస్థ నికర నష్టాలను ప్రకటించింది. దీనికి ప్రధాన కారణం వ్యాపార నిర్వహణలో లోపం కాదు, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ భారీగా పడిపోవడమే. ఈ కారణంగా కంపెనీ ఏకంగా రూ. 2,892 కోట్ల ఫారెక్స్ నష్టాన్ని చవిచూసింది. ఈ ఫారెక్స్ ప్రభావాన్ని మినహాయిస్తే, ఇండిగో వాస్తవానికి రూ. 103.9 కోట్ల లాభంతోనే కొనసాగుతోంది. మరోవైపు, ఇండిగోను ప్రపంచంలోనే అత్యంత సమర్థవంతమైన, లాభదాయకమైన ఎయిర్‌లైన్స్‌లో ఒకటిగా తీర్చిదిద్దిన సహ వ్యవస్థాపకుడు రాకేశ్ గంగ్వాల్ సంస్థ నుంచి నిశ్శబ్దంగా నిష్క్రమించారు. 2021 డిసెంబరులో 36 శాతంగా ఉన్న ఆయన వాటా, అక్టోబర్ 2025 నాటికి 5 శాతం కంటే దిగువకు పడిపోయింది. ఒక్క 2025లోనే ఆయన రెండు భారీ విక్రయాలు జరిపారు. మే నెలలో రూ. 6,800 కోట్లు, ఆగస్టులో రూ. 7,020 కోట్ల విలువైన వాటాలను అమ్మేశారు. ఈ మొత్తం నిష్క్రమణ ప్రయాణంలో ఆయన రూ. 45,000 కోట్లకు పైగా ఆర్జించినట్లు అంచనా. ప్రస్తుతం ఇండిగో ఒక పరివర్తన దశలో ఉంది. ఒకవైపు కరెన్సీ షాక్‌లు, ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ రన్‌వే మూసివేత వంటి మౌలిక సదుపాయాల సమస్యలను ఎదుర్కొంటోంది. అదే సమయంలో యాజమాన్య నిర్మాణంలోనూ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఈ సవాళ్ల మధ్యే అంతర్జాతీయంగా కార్యకలాపాలను విస్తరించేందుకు సిద్ధమవుతోంది. ఇండిగో 2025 డిసెంబర్ నాటికి సుదూర ప్రయాణాలు చేయగల ఎయిర్‌బస్ విమానాలను ప్రవేశపెట్టనుంది. విదేశీ కరెన్సీలలో ఆదాయం సంపాదించడం ద్వారా ఫారెక్స్ నష్టాలను సహజంగా తగ్గించుకోవాలని (నేచురల్ హెడ్జ్) వ్యూహరచన చేస్తోంది. వ్యవస్థాపకుల మధ్య విభేదాల నీడలు ఇంకా కొనసాగుతున్నప్పటికీ, భవిష్యత్ వృద్ధికి పటిష్టమైన ప్రణాళికలతో ఇండిగో ముందుకు సాగుతోంది.

# ఎన్నికల చోరీల ద్వారా మోదీ ప్రధాని అయ్యారు...

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ : నరేంద్ర మోదీ ఎన్నికల చోరీలతో ప్రధానమంత్రి పదవిలోకి వచ్చారంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ వ్యవస్థీకృతంగా ఎన్నికల చోరీలకు పాల్పడుతోందని, ఈ నిజాన్ని దేశ యువత (జెన్ జీ) ముందు ఆధారాలతో సహా ఉంచుతానని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన 'హెచ్-ఫైల్స్' మీడియా సమావేశంలో రాహుల్ మాట్లాడుతూ, "మా దగ్గర చాలా ఆధారాలున్నాయి. ఈ ప్రక్రియను మేం కొనసాగిస్తాం. నరేంద్ర మోదీ ఎన్నికలను ఎలా దొంగిలించి ప్రధాని అయ్యారో జెన్ జీ యువతకు స్పష్టంగా వివరిస్తాం. బీజేపీ ఎన్నికలను దొంగిలిస్తోంది. ఈ విషయంలో ఎలాంటి సందేహం లేదు" అని తీవ్రంగా విమర్శించారు. నకిలీ ఓట్లు, ఓటర్ల జాబితాలో నకిలీ ఫొటోలు వంటి అంశాలపై తాను చేసిన ఆరోపణలకు ఎన్నికల సంఘం (ఈసీ) నుంచి ఎలాంటి స్పందన రాలేదని రాహుల్ అన్నారు. బీజేపీ ఈసీని వెనకేసుకొస్తోందని, కానీ తాము చేసిన ఆరోపణలను మాత్రం ఖండించడం లేదని ఆయన పేర్కొన్నారు. తాము చూపుతున్న



ఆధారాలన్నీ ఈసీ నుంచి సేకరించినవే అని తెలిపారు. ఓటర్ల జాబితాలో బ్రెజిల్‌కు చెందిన లారిస్సా నెరీ అనే మహిళ ఫొటోను చేర్చడం ఒక చిన్న ఉదాహరణ మాత్రమేనని రాహుల్ అన్నారు. "అసలు సమస్య నరేంద్ర మోదీ, అమిత్ షా, ఎన్నికల సంఘం కలిసి రాజ్యాంగంపై దాడి చేస్తుండటం. ఒకే వ్యక్తి బహుళ ఓట్లు వేయడం, ఒకే బూత్‌లో ఒక మహిళకు 200 ఫొటోలు ఉండటం వంటివి జరుగుతున్నాయి. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, హర్యానా, గుజరాత్‌లలో ఇది జరిగింది. ఇప్పుడు బీహార్‌లోనూ అదే చేయబోతున్నారు" అని రాహుల్ ఆరోపించారు. ఈ ఆరోపణల నేపథ్యంలో బ్రెజిల్ మహిళ లారిస్సా నెరీ కూడా ఒక వీడియో ద్వారా స్పందించారు. "భారత్‌లో ఎన్నికల కోసం ఎవరో నా పాత ఫొటోను వాడుకుంటున్నారు. అది నేను 18-20 ఏళ్ల వయసులో ఉన్నప్పటి ఫొటో. నన్ను భారతీయురాలిగా చూపి ప్రజలను మోసం చేస్తున్నారు" అని ఆమె తన వీడియోలో పేర్కొన్నారు.

# సంపాదకీయం

## నితీశ్‌ను కాదనలేని బీజేపీ

'బిహార్‌కి మజ్‌బూరి హై, నితీశ్‌కుమార్ జరూరి హై' (బిహార్ నిస్సహాయంగా ఉన్నది, నితీశ్‌కుమార్ నాయకత్వం అవసరం)... ఈ ఆకర్షణీయ నినాదాన్ని నేను మొట్టమొదట 2017లో భారతీయ జనతా పార్టీ కార్యాలయం వెలుపల విన్నాను. అనూహ్యంగా విన్న ఉద్ఘోష అది. లాలూప్రసాద్ యాదవ్‌తో ఉన్న రాజకీయ అనుబంధాన్ని తెగతెంపులు చేసుకుని నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీలో మళ్లీ చేరేందుకు నితీశ్ నిర్ణయించుకున్న సందర్భమది. బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగేందుకే నితీశ్ పార్టీ మారారని మరి చెప్పనవసరం లేదు. మోదీతో ఉన్న పాతస్నేహాన్ని మళ్లీ చిగురింపచేసుకునేందుకే ఆయన ఆ నిర్ణయం తీసుకోలేదు. రాజకీయ సౌలభ్యం కోసమే ఆయన మళ్లీ మోదీతో చేయి కలిపారు. ఇది జరిగి ఎనిమిది సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఆ పరిస్థితిలో మార్పు ఏమీ లేదు. సరే బీజేపీకి నితీశ్‌బాబు పట్ల ప్రత్యేక ప్రేమ ఏమీ లేదు. 2013లో ప్రధానమంత్రి పదవికి అవసరమైన అర్హతలు నరేంద్ర మోదీకి లేనేలేవని తొట్టతొలుత నిరసన తెలిపిన నేత నితీశ్‌కుమార్. ఈ విషయాన్ని బీజేపీ మరచిపోయి ఉండదు. అయితే బిహార్‌లో ఎన్డీఏకు సమర్థంగా నేతృత్వం వహించగల నాయకుడు మరొకరు లేరన్న వాస్తవమూ బీజేపీకి బాగా తెలుసు. నితీశ్‌కు ప్రత్యామ్నాయంగా మరెవ్వరూ లేనందునే బీజేపీ ఆయనను ముఖ్యమంత్రిగా కొనసాగనిస్తోంది. వృద్ధాప్యం పైబడిన నేత నితీశ్. వయసు పొద్దు వాలిపోయిన వేళ ఆరోగ్యం సైతం ఆయనకు దూరంగా ఉంటోంది. ఇటువంటి పరిస్థితుల్లో మోదీయే సర్వం అయిన ఢిల్లీ దర్బార్‌కు విధేయుడుగా ఉండడమే మేలు అని నితీశ్ నిర్ణయించుకున్నారు. ఆ నిర్ణయంతో ఆయన నిశ్చింతగా ఉన్నారు. బిహార్ రాజకీయాలలో షేక్‌స్పియర్ విషాద నాటకం తరహాలో ఒక నాటకం సుదీర్ఘకాలంగా ప్రదర్శితమవుతోంది. మండల్ ఉద్యమంతో ఈ విషాద ప్రహసనం ప్రాంభమయింది. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికలు ఆ సుదీర్ఘ నాటకంలో చివరి అంకంగా చెప్పవచ్చు. మూడున్నర దశాబ్దాల క్రితం మండల్ ఉద్యమంతో ప్రభవించిన నాయకద్వయం లాలూప్రసాద్ యాదవ్, నితీశ్‌కుమార్. 'బ్రదర్స్ బిహారీ'గా సుప్రసిద్ధమయ్యారు. అయితే పరస్పరం పూర్తిగా భిన్నమైనవారు. తొలి జనప్రియ నాయకుడుగా అధికార అందలాలు ఎక్కిన లాలూప్రసాద్ యాదవ్ ఇప్పుడు శారీరకంగా బలహీనుడు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనలేకపోతున్న అనారోగ్యగ్రస్తుడు. పార్టీ బాధ్యతలను పూర్తిగా కుమారుడు తేజస్వి యాదవ్‌కు అప్పగించారు. తేజస్వి నవతరం నాయకుడు. అయితే తండ్రిలో ఉన్న జన సమ్మోహన శక్తి ఈ యువనేతలో కానరాదు. 1970 దశకంలో జయప్రకాష్ నారాయణ్ నాయకత్వంలో జరిగిన విద్యార్థి యువజన ఉద్యమం నుంచి ప్రభవించిన నాగరీక నాయకుడు నితీశ్‌కుమార్. ఈయనా ఇప్పుడు వృద్ధాప్య సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్నారు. శరీరాని కంటే మానసిక సామర్థ్యాలను కుంగదీస్తున్న అనారోగ్యమది. బారతీయ జనతా పార్టీకి నరేంద్ర మోదీయే సర్వోన్నత నాయకుడు. మోదీ మాటే తుది మాట. అయితే సమస్త బిహార్ ప్రజలను సమరీతిలో ఆకట్టుకోగల సమర్థ నాయకత్వం బిహార్‌లో బీజేపీకి లేదు. భారత జాతీయ కాంగ్రెస్ శక్తియుక్తులను కాలం హరించివేసింది. ఇప్పుడు ఈ పార్టీ దాదాపు అచేతన స్థితిలో ఉన్నది. ఇక యువ నాయకుడు ప్రశాంత్ కిశోర్ బిహారీలను విశేషంగా ఆకట్టుకుంటున్నారు, సందేహం లేదు. అయితే కులమే నిర్ణయాత్మక అంశంగా ఉన్న బిహార్ రాజకీయాలలో ఈ యువనేత జయపతాక ఎగురవేయగలడా? సంప్రదాయ అధికార నిర్మాణాలు, సామాజిక నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే ఈ కొత్త నేత బిహార్ సమాజంలో మౌలిక మార్పులు తీసుకువస్తానని వాగ్దానం చేస్తున్నారు. బిహార్ ఓటర్లలో అత్యధికులు సైతం మౌలిక మార్పులు కోరుకుంటున్నారు. మరి ప్రశాంత్ కిశోర్ నాయకత్వంలోని జన్ సురాజ్ పార్టీకి వారు ఓటు వేస్తారా? ఇప్పుడు మళ్లీ నితీశ్‌కుమార్ విషయానికి వద్దాం. బిహార్ ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేయడంలో నితీశ్ రికార్డు సృష్టించారు. ఇప్పటికి మొత్తం తొమ్మిదిసార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. రాజకీయ అథ్లెటిక్స్‌లో ఒలింపిక్ స్వర్ణపతకాన్ని అందుకోవడానికి ఆయన అందరికంటే బాగా ముందంజలో ఉన్నారు మరి. అనేక పరిమితులు ఉన్నప్పటికీ బిహార్‌కు ఆయన నాయకత్వం తప్పనిసరి అని పలువురు, ముఖ్యంగా బీజేపీ భావిస్తోంది. ఐదు సంవత్సరాల క్రితం కొత్త తరం బిహారీ రాజకీయ నాయకుడు చిరాగ్ పాశ్వాన్‌ను ప్రోత్సహించడం ద్వారా నితీశ్ స్థాయిని తగ్గించేందుకు బీజేపీ ప్రయత్నించింది నితీశ్ ప్రాధాన్యాన్ని తగ్గించడం ద్వారా జనతాదళ్ (యునైటెడ్) పార్టీ ఓటర్లను తనవైపు తిప్పుకోవాలన్నది బీజేపీ ఎత్తుగడ. ఈ వ్యూహం దాదాపుగా ఫలించింది. గత శాసనసభ ఎన్నికల్లో జనతాదళ్(యు) కేవలం 43 సీట్లు మాత్రమే కైవసం చేసుకోగా బీజేపీ 74 నియోజకవర్గాలలో జయపతాక నెగురవేసింది. బీజేపీ, జనతాదళ్(యు) మధ్య అధికార సమతౌల్యత జాతీయ రాజకీయ పక్షానికే అనుకూలంగా మారింది. అయినప్పటికీ నితీశ్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించేందుకు బీజేపీ సంకోచించింది. తమ సొంత అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేసేందుకు సుముఖత చూపలేదు. నితీశ్‌కుమార్ అపరచాణక్యుడు. బీజేపీ ఎత్తుగడలను అర్థం చేసుకున్నారు. ఆ పార్టీతో పొత్తును కొనసాగించడం ప్రమాదకరమని భావించారు. మహారాష్ట్రలో శివసేనను నిలువునా చీల్చివేసిన రీతిలో బిహార్‌లో తన పార్టీని బీజేపీ చీల్చకుండా ఉంటుందా అని నితీశ్ ఆలోచించారు. సంభావ్య పర్యవసానాల గురించి భయపడ్డారు. 2022లో బీజేపీతో తెగతెంపులు చేసుకుని ప్రతిపక్ష కూటమి 'ఇండియా'లో చేరారు.

# వందేమాతరం స్వాతంత్ర్య స్ఫూర్తి నుండి జాతి గర్వం వరకు..




ఆనాది నుండి మాతృదేవోభవ అంటూ అమ్మలోని గొప్పతనాన్ని యావత్ ప్రపంచానికి తెలియజేసిన సంస్కృతి మనది. ఆటలోనైనా.. అంతరిక్ష ప్రయోగాలలోనైనా.. రాజకీయంలోనైనా... ఏ రంగంలోనైనా... అంతర్జాతీయ స్థాయిలో మన దేశం గెలిచినప్పుడు ప్రతీ భారతీయుడి హృదయ విజయ గీతం వందేమాతరం అవుతుంది. అపరిమిత ఆనందంతో మనసంతా ఉప్పొంగిపోతుంది. ఎన్నో తరాలు మారాయి. ఎన్నో తత్వాలు ఆవిర్భవించాయి. కాలం గుండెలో 15 దశాబ్దాలు గడిచిపోయాయి. అయినప్పటికీ... నేటికీ.. వందేమాతరం మన జాతి ఐక్యతా నినాదం.

రాజ్యాంగం మించిన రిజర్వేషన్ హామీలు వాస్తవం ఎంత, మాయ ఎంత?

వందేమాతరం మన అస్తిత్వపు సంకేతం. ఆనాటి స్వాతంత్ర్య సంగ్రామంలోనైనా... నేడు వికసిత భారతంలోనైనా వందేమాతరం మనకు జీవనోదయం..! సత్యోదయం..!

### దేశవ్యాప్తంగా వందేమాతరం ఆలాపన

మనమంతా బ్రిటిష్ వలస పాలనలో ఉన్న కాలంలో "గాడ్ సేవ్ ద కింగ్" భారత జాతీయ గేయంగా ప్రకటించాలని అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం అడుగులు వేసింది. ఆ సందర్భంలో ప్రముఖ బెంగాలీ రచయిత, ఆధునిక సాహితీ సామ్రాట్‌గా పేరుపొందిన బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ మాతృభూమిని స్తుతిస్తూ, నమస్కరిస్తూ, మాతృమూర్తితో పోలుస్తూ, ప్రతి అక్షరంలో దేశభక్తిని నింపుతూ రెండు పాదాలతో వందేమాతరం గేయాన్ని 1875 నవంబర్ 7న బెంగాలీలో రచించారు. వందేమాతర గేయానికి ప్రస్తుతం 150 ఏళ్లు. ఈ సందర్భంగా వందే మాతరం వేడుకలను దేశవ్యాప్తంగా విభిన్న కార్యక్రమాలతో పాటు, 150 ప్రముఖ స్థలాల్లో, 150 మంది గాయకుల సమక్షంలో భారత ప్రభుత్వం ఘనంగా నిర్వహించనుంది. నవంబర్ 7న ఉదయం 10 గంటలకు వందేమాతరం అన్ని విద్యాసంస్థల్లో సామూహికంగా ఆలపించనున్నారు. విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, ఉపన్యాస, దేశభక్తి పాటల పోటీల వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

### వివక్షకు వ్యతిరేకంగా పుట్టిన గేయం

బ్రిటిష్ ప్రభుత్వం కింద డిప్యూటీ మెజిస్ట్రేట్‌గా విధులు నిర్వహిస్తున్న బంకించంద్ర... ఓ సందర్భంలో వివక్షకు లోనవుతాడు. నాలాంటి వ్యక్తికే ఇన్ని అవమానాలు జరిగితే సామాన్య భారతీయుడి పరిస్థితి ఏంటనే ఆవేదనతో, ఆలోచనతో, బలమైన దేశభక్తి సంకల్పంతో రాసిన, బ్రిటిష్ సామ్రాజ్యంపై సమర శంఖం పూరించిన వజ్రాయుధం వందేమాతరం. 1777లో బ్రిటిష్ వాళ్ల పైన పోరాడిన సన్యాసుల జీవితాల గురించి రాసిన 'ఆనంద మఠ్' నవలలో వందేమాతర గీతాన్ని ఆరు పాదాలతో ఉపయోగించారు. ఆ నవల విశేష పాఠకాదరణ పొందినప్పటికీ, వందేమాతరం కవిత పెద్దగా ఆదరణకు నోచుకోలేదు. ఈ గేయంలోని స్ఫూర్తిని, రచనలోని తాత్వికతని అర్థం చేసుకున్న రవీంద్రనాథ్ ఠాగూర్ 1896లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో ఈ గీతాన్ని పఠించడంతో అప్పటి నుంచి వందేమాతరం ఉదయించడం మొదలెట్టింది.

ఇన్‌ఫ్లూయెన్సర్లూ జాగ్రత్త.. ప్రమోషన్స్ ముందు ఆలోచించండి!

### దేశభక్తికి, జాతి స్ఫూర్తికి ఇది పునాది..

'వందేమాతరం గీతం ఒక మంత్రంలా ఉంది. ఇది స్వార్థం లేకుండా, జీవితాన్ని దేశభక్తితో అర్పించిన బంకించంద్ర అద్భుత రచన. దేశభక్తి భావాలకు, జాతి స్ఫూర్తికి ఇది పునాదిగా నిలిచింది' అంటారు అరవింద యోగి. బ్రిటిష్ వారు విభజించు- పాలించు వ్యూహంతో హిందువుల-ముస్లింల ఐక్యత దెబ్బ తీయాలనుకున్నారు. 1905 బెంగాల్ విభజన సందర్భంలో వందేమాతరం మన జాతి ఐక్యతకు ప్రతిబింబంగా నిలిచింది. ఓ విప్లవ గీతంగా, సమర నినాదంగా, నిరసన గీతమై 'వందేమాతరం' బ్రిటిష్ వాళ్లపై యుద్ధం చేసింది. యావత్ భారత జాతిలో స్వాతంత్ర స్ఫూర్తిని రగిలించింది. అప్పటినుంచీ... స్వాతంత్ర సంగ్రామంలో జరిగిన ప్రతీ కార్యక్రమంలో, ఉద్యమంలో కుల మతాలకతీతంగా ప్రజలంతా వందేమాతరం ఆలపిస్తూ, మనలోని బలమైన స్వాతంత్ర కాంక్షను తెలియజేశారు. అన్ని భాషల్లో వందేమాతరంను అనువదించి కరపత్రాలుగా మార్చారు. స్వాతంత్ర పోరాట యోధులు వందేమాతరాన్ని జైలు జీవితాల్లో కూడా ఆలపించి తమ ధైర్యాన్ని ప్రదర్శించారు. చివరికి బ్రిటిష్ ప్రభుత్వం వందేమాతర గీతాలాపనను నిషేధించింది.

వాట్సాప్‌లో కోర్టు ఉత్తర్వు.. బయటపడిన మరో డిజిటల్ మోసం!

### జాతీయ గీతంతో సమాన స్థాయి

వందేమాతరాన్ని జాతీయగీతంగా ప్రకటించాలనే ఉద్దేశం కాంగ్రెస్‌కు ఉన్నప్పటికీ... అప్పట్లో కొందరు ముస్లిం నేతల నుంచి అభ్యంతరాలు వచ్చాయి. అయితే పాటలోని మొదటి రెండు పాదాలు ఏ మతానికి వ్యతిరేకం కాదని స్వయంగా రవీంద్రనాథ్ ఠాగూర్ స్పష్టం చేశారు. 1947 స్వాతంత్ర గాలులు ప్రతి భారతీయుడి శ్వాసగా మారిన సందర్భంలో మన విజయ గీతంగా ఆకాశవాణిలో వందేమాతరం వినిపించింది. 1950 రాజ్యాంగ పరిషత్ సమావేశంలో వందేమాతరం గేయానికి సముచిత స్థానం ఇస్తూ, రవీంద్రుడి జనగణమన జాతీయ గీతంతో సమాన స్థాయి హోదాను కల్పించారు.

అంతర్జాతీయంగా వందేమాతరానికి రెండో స్థానం

2002లో బీబీసీ వరల్డ్ సర్వీస్ అన్ని కాలాలలోనూ అత్యంత ప్రసిద్ధి చెందిన పది పాటలలో అంతర్జాతీయ స్థాయిలో వందేమాతరం రెండవ స్థానాన్ని పొందింది. మహాత్మా గాంధీ వందేమాతరాన్ని దేశాభిమానం, జాతి ఐక్యతకు ప్రేరణగా ఉన్న అద్భుత గీతం అని భావించారు. ఈ పాటలోని భావాలను తను స్వాధీనం చేసుకుని స్వాతంత్ర్య సంగ్రామంలో అహింసా మార్గాన్ని కొనసాగించారు. ప్రజలలో జాతి పట్ల ప్రేమ, ఉత్తేజాన్ని, చైతన్యాన్ని కలిగించారు. వందేమాతరం సుజలాం సుఫలాం అన్న ఈ రెండు పాదాల గేయం.. ప్రతి భారతీయుడి గుండె గోళంలో జాతీయ జెండాను ఎగరేస్తూ.... సగర్వంగా ఇంకా కొన్ని శతాబ్దాల పాటు మన రక్తనాళాల్లో ప్రవహిస్తూనే ఉంటుంది.

# రాజ్యాంగం మించిన రిజర్వేషన్ హామీలు వాస్తవం ఎంత, మాయ ఎంత?




రాష్ట్రంలో మరోసారి బీసీ రిజర్వేషన్ల ఉద్యమం ఊపందుకుంటోంది. ఈ సందర్భంగా ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటూ తామే నిజాయితీగా బీసీ రిజర్వేషన్లు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని రాజకీయ పార్టీలు పోటీపడుతుండగా బీసీ సంఘాలు కూడా తామే చిత్తశుద్ధితో పోరాడుతున్నట్లు ఢంకా బజాయిస్తున్నాయి. మరి వాస్తవానికి ఈ పద్ధతిలో రిజర్వేషన్లు అమలు చేయడం కేంద్ర ప్రభుత్వానికి కానీ, రాష్ట్ర ప్రభుత్వానికి గానీ సాధ్యమవుతుందా?

### వందేమాతరం %-% స్వాతంత్ర్య స్ఫూర్తి నుండి జాతి గర్వం వరకు..

రాజ్యాంగంపై అవగాహన ఉన్న వారు ఇది సాధ్యం కాదని సమాధానమిస్తున్నారు అలాంటప్పుడు ఇంత తతంగం ఈ పార్టీలు ఎందుకు చేస్తున్నట్లు? రిజర్వేషన్ల పేరుతో ప్రజల మధ్య విభేదాలు ఎందుకు పెంచుతున్నట్లు?

రాజ్యాంగ విరుద్ధమని తెలిసినా..

### జనజాగృతి గీతం %-% వందేమాతరం..!

సామాజికంగా వివక్షకు గురవుతున్న, ఆర్థికంగా వెనుబాటుతనంలో ఉన్న ప్రజలను అభివృద్ధి పథంలో నిలిపేందుకు భారత రాజ్యాంగం రిజర్వేషన్ల సౌకర్యం కల్పిస్తోంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 16(4) తగినంత ప్రాతినిధ్యం లేని ఏ వెనుకబడిన తరగతి పౌరులకైనా రిజర్వేషన్లు అందించే అధికారం రాష్ట్రానికి ఉంది. వెనుకబాటుతనాన్ని నిర్ణయించే ప్రమాణాలు మతం ఆధారంగా కాకుండా సామాజిక, ఆర్థిక స్థితిపై ఆధారపడి ఉండాలని రాజ్యాంగం సూచిస్తుంది. అయితే రిజర్వేషన్ల సౌకర్యాన్ని రాజకీయ పార్టీలు తమ ఓట్ల రాజకీయాల కోసం స్వార్థంతో ఉపయోగించుకుంటుండడంతో అసలైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుంది. కోర్టు పలు సందర్భాలలో మతం ఆధారంగా రిజర్వేషన్ ఇవ్వకూడదని స్పష్టంగా చెబుతున్నా రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42% రిజర్వేషన్ పేరుతో, గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ, ముస్లిం రిజర్వేషన్లు పెంచుతూ ప్రజలలో రిజర్వేషన్‌పై లేనిపోని ఆశలు రేకెత్తించడం ఎంతవరకు సమంజసం? రాజ్యాంగ విరుద్ధంగా ఈ రిజర్వేషన్లు ఆమోదించమని పార్టీలతో పాటు కుల సంఘాలు కూడా కేంద్ర ప్రభుత్వాన్ని దూషించడం కరెక్టేనా?

ఇన్‌ఫ్లూయెన్సర్లూ జాగ్రత్త.. ప్రమోషన్స్ ముందు ఆలోచించండి!

రిజర్వేషన్ పెంచితే ఎవరికి లాభం?

ఈ పార్టీలకు బీసీ రిజర్వేషన్ల విషయంలో చిత్తశుద్ధి ఉంటే గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీజేపీ గెలిస్తే బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రిని చేస్తామని వాగ్దానం చేసినా ఏ ఒక్క బీసీ కులసంఘం కూడా తమ పార్టీకి ఎందుకు మద్దతివ్వలేదనే బీజేపీ నాయకుల ప్రశ్నకు సమాధానం ఇస్తారా? కాంగ్రెస్ పార్టీ నిజంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచి అసలైన బీసీలకు న్యాయం చేస్తుందా.. బీసీలు సంబర పడవచ్చా? అనే విషయాన్ని పరిశీలిస్తే, సామాజికంగా వెనుకబడిన హిందూ బీసీలకు రిజర్వేషన్లు ఎంత శాతం పెరిగినట్లు? రాష్ట్ర జనాభాలో దాదాపు 60 శాతానికి పైగా ఉన్న వీరికి పెరిగిన 42 శాతం రిజర్వేషన్లలో 10 శాతం ముస్లిం బీసీ కులాలకు కేటాయిస్తే, ఇక మిగిలింది 32 శాతం. బీసీ కులాలవారికి ఇప్పుడున్న 27 శాతంతో పోల్చితే ఎంత శాతం పెరిగినట్లు? కేవలం 5 శాతం మాత్రమేనా? మరి ఈ బీసీ కుల సంఘాలు ఎందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి అండగా నిలుస్తున్నట్లు? ఇప్పుడు బీసీలలో చేర్చిన ముస్లిం కులాల వారు మైనార్టీ సంక్షేమం పేరుతో కూడా లబ్ధి పొందే అవకాశం ఉంది. ఇక ఈడబ్ల్యూఎస్ కోసం ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 10 శాతం రిజర్వేషన్లలో ఇప్పటికే వీరంతా రిజర్వేషన్లు పొందే అవకాశం ఉండగా కొత్తగా బీసీ-ఈలో కూడా వీరు రిజర్వేషన్లు పొందే అవకాశం ఉంది. కాంగ్రెస్ ఈ కొత్త వివాదానికి ఎందుకు తెరతీసినట్లు?

వాట్సాప్‌లో కోర్టు ఉత్తర్వు.. బయటపడిన మరో డిజిటల్ మోసం!

కేవలం ఓట్ల కోసమే..

వాస్తవానికి ముస్లింలు కూడా తమకు రిజర్వేషన్లు కల్పించాలని ఏ రోజూ బహిరంగంగా డిమాండ్ చేసిన సందర్భాలూ లేవు. ఇప్పుడు జరుగుతున్న బీసీ రిజర్వేషన్ల ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొంటున్న ఉదాహరణలు కూడా అంతగా లేవు. ఈ విషయంలో వారిని తప్పు పట్టాల్సిన అవసరం కూడా అంతగా లేదు. ఎందుకంటే ప్రభుత్వమే వారికి రిజర్వేషన్లు కల్పిస్తామంటుంటే వారెందుకు వ్యతిరేకిస్తారు? కాంగ్రెస్ పార్టీ కేవలం ఈ రిజర్వేషన్ల పేరుతో ప్రజలను మభ్యపెట్టి ప్రతిపక్షాల కంటే తమకే చిత్తశుద్ధి ఎక్కువుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గంపగుత్తగా ఓట్లు వేయించుకోవాలని మాత్రమే దీనిపై రాజకీయాలు చేస్తుంది. ఇప్పటికైనా బీసీ కులాల ప్రజలు వాస్తవాలను గ్రహించాలని ఒక బీసీ వ్యక్తిగా అభిలషిస్తున్నాను. కుల సంఘాల నాయకులు సైతం రాజకీయ పార్టీలు ఆడుతున్న జగన్నాటకంలో పాత్రధారులు కాకుండా ఏ రాజకీయ పార్టీకి ఎంత చిత్తశుద్ధి ఉందో గ్రహించి ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళ్లకపోతే రాబోయే తరాలు కూడా క్షమించవనే విషయాన్ని గ్రహించాల్సిన అవసరం ఎంతయినా ఉంది.

# న్యూయార్క్ ఫలితం.. దేనికి సంకేతం?

అత్యంత ధనిక దేశంలోని అత్యంత ధనిక మెగా సిటీ అయిన న్యూయార్క్ మేయర్ పదవికి జోహ్రాన్ మమ్దానీ ఎన్నికవడం అమెరికన్లనే కాదు, ప్రపంచాన్నీ నివ్వెరపరిచింది. భారత సంతతికి చెంది, ఆఫ్రికా, దక్షిణాసియా నేపథ్యం ఉన్న 'డెమొక్రాటిక్ సోషలిస్ట్' జోహ్రాన్ మమ్దానీ ఈ ఎన్నికల్లో విజయం సాధించడం ఏకైక అగ్రరాజ్య గమనంలో వస్తున్న మార్పునకు స్పష్టమైన సంకేతం. అమెరికాను శ్వేతజాతీయులకు, సంపన్న కార్పొరేట్ శక్తులకు, సాంప్రదాయ, ఛాందస క్రైస్తవ విశ్వాసులకు అత్యంత అనుకూల దేశంగా మార్చడమేగాక, ప్రపంచం నలుమూలల నుంచీ వచ్చి అమెరికాలో సంపద సృష్టిస్తున్న విదేశీయులను తరిమివేయాలన్న తిరోగామి శక్తులకు నాయకుడిగా అవతరించాడు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఇలాంటి బడా నేత మద్దతున్న తన ప్రత్యర్థి, న్యూయార్క్ మాజీ గవర్నర్ ఆండ్రూ కుమోమోను ఓడించి మమ్దానీ సంచలనం సృష్టించారు. గడచిన పదేండ్లుగా అమెరికా ఆర్థిక వ్యవస్థ అనేక సంక్షోభాలను ఎదుర్కొంటున్నది. బిలియనీర్ల సంఖ్య పెరగడంతో పాటు ఆర్థిక అసమానతలూ ఊహించని స్థాయిలో పెరిగిపోతున్నాయి. పూర్వ డెమొక్రాటిక్ అధ్యక్షుడు జో బైడెన్ కాలంలో మొదలైన ద్రవ్యోల్బణం అమెరికాలో దిగువ మధ్య తరగతి, శ్రామికవర్గాల నడ్డివిరిచే స్థాయికి చేరుకున్నది. దీనికి ట్రంప్ విధానాలు తోడై సంపన్న నగరం న్యూయార్క్ సహా అమెరికాలోని అన్ని ప్రాంతాల సామాన్య ప్రజల బతుకును దుర్భరం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో న్యూయార్క్ మేయర్ ఎన్నికల ప్రచారంలో డెమొక్రాటిక్ సోషలిస్టుగా ముద్రపడిన మమ్దానీ ఇచ్చిన హామీలను ఇండియా సహా అనేక దేశాల రాజకీయ పరిశీలకులు ఎగతాళి చేశారు. న్యూయర్క్ నగరంలో ప్రజలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, రిటెయిల్ దుకాణాలను ప్రభుత్వం నడపడం, ఇండ్ల అద్దెలు పెరగకుండా నిలిపివేయడం, ఏడాదికి పది లక్షల డాలర్ల కన్నా ఎక్కువ సంపాదించేవారిపై 2 శాతం పన్ను విధింపు, ఇంకా అవసరమైన వారికి గృహనిర్మాణ పథకాల అమలు వంటి హామీలతో మమ్దానీ ఆ ఎన్నికల్లో న్యూయార్కర్లను ఆకట్టుకున్నారు. ఇండియా వంటి వర్ధమాన దేశాల్లో ఓట్ల వరదను తీసుకొచ్చే ఇలాంటి జనాకర్షక పథకాల హామీలు అమెరికా బడా నగరంలో మమ్దానీకి ఓట్ల వర్షం



కురిపిస్తాయా? అని ఎందరో పెదవి విరిచారు. అయితే న్యూయార్క్ నగర ప్రజలు ముఖ్యంగా అల్పాదాయవర్గాలు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న కష్టాలు మమ్దానీ గెలుపునకు మార్గం సుగమం చేశాయి. మమ్దానీ గెలిస్తే న్యూయార్క్‌కు నిధులు నిలిపివేస్తానన్న అధ్యక్షుడి ఛీంకారాలను జనం ఖాతరు చేయలేదు. ప్రజల తక్షణ కష్టాలు తీర్చడానికి మమ్దానీ విడమర్చి చెబుతున్న సామ్యవాదమే తగిన మందని నమ్మి నగరంలోని 85 లక్షల జనాభాలో 50.4% మందికి పైగా ఆయనకు ఓటేశారు. అమెరికా సర్కారు అనుసరించే కార్పొరేట్ అనుకూల పెట్టుబడిదారీ విధానానికి, ఆశ్రిత పోకడలకు ఏ మాత్రం అనుకూలం కాదని, మారుతున్న కాలంలో మమ్దానీ రూపంలో వీస్తున్న కొత్త గాలులకు తాము అనుకూలమని డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థిని గెలిపించడం ద్వారా నిరూపించారు.

మమ్దానీ హామీలు ఆచరణ సాధ్యమేనా?

ప్రచారం సందర్భంగా మమ్దానీ ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు అన్నింటినీ అమలు చేయడం అతని వల్ల కాదని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. ప్రచారం మొదలైనప్పుడు అవసరమైన ప్రజలకు ఉచితంగా ఇంట్లో వాడే సరుకులు ఇస్తామన్న హామీని మమ్దానీ కొంత సవరించుకుని వాటిని 'చౌక ధరలకు' అందేలా చూస్తానని వాగ్దానం చేశారు. నగరంలో ప్రజా రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడమేగాక, అధిక ఖర్చుతో కూడుకున్నది. మరి పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ద్వారా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ఎంతవరకు సాధ్యమో కాలమే నిర్ణయిస్తుంది. తల్లిదండ్రుల్లో ఒకరే (సింగిల్ పేరెంట్స్) తమ సంతానాన్ని, తమను తాము పోషించుకోవడానికి రెండు ఉద్యోగాలు చేస్తున్న న్యూయార్క్‌లో ఇలాంటి జనం ఎక్కువ. అలాంటి తల్లిదండ్రుల పిల్లల బాగోగులు చూడడానికి ఉచిత సౌకర్యాలు కల్పిస్తానన్న ఈ యువ నేత హామీ ఎంతవరకు ఫలిస్తుందో చూడాలి. ట్రంప్ పాలనలో వలస జనంపై ఇమిగ్రేషన్, కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసీఈ) సిబ్బంది చేసే దుర్మార్గమైన దాడులను అడ్డుకోవాల్సిన బాధ్యత కూడా మమ్దానీపై పడింది. ఈ విషయంలో పాలక రిపబ్లికన్ పార్టీకి చెందిన మాగా' (మేక్ అమెరికా గ్రేట్ అగైన్) శక్తుల దుందుడుకు మాటలను, చేతలను ఈ మహానగరంలో అడ్డుకోవడం కొత్త సోషలిస్ట్' మేయర్‌కు అంత సులువు కాదు.

డెమొక్రాటిక్ సోషలిస్ట్' పోకడలు కొత్తేమీ కాదు

న్యూయార్క్ మేయర్ ఎన్నిల్లో ట్రంప్ మద్దతు ఉన్న అభ్యర్థిని ఓడించి మమ్దానీ విజయం సాధించడాన్ని అమెరికాలో సామ్యవాద జెండా ఎగరడం మొదలైనట్టు'గా కొందరు సంబరపడుతున్నారు. అమెరికా యావత్తూ ఇక వామపక్ష మార్గంలో పయనించబోతోందనడానికి న్యూయార్క్ మేయర్ ఎన్నిక సంకేతమని కూడా వ్యాఖ్యలు, ఆకాంక్షలు వినిపించాయి. వాస్తవానికి గత కొన్నేళు ్లగా అమెరికా పశ్చిమాన ఉన్న వాషింగ్టన్ స్టేట్‌లోని అతిపెద్ద నగరం సియాటిల్ (ఐటీ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ప్రధాన కార్యాలయం రెడ్‌మాండ్ ఉన్న ప్రదేశం) నగర కౌన్సిల్ ఎన్నికల్లో సైతం డెమొక్రాటిక్ సోషలిస్టులు చెప్పుకోదగిన ఘన విజయాలు సాధించారు.

## కోటనందూరు పరిసరాల గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం కోసమే సహస్ర హాస్పిటల్....

డాక్టర్ ఎం.రామకృష్ణ.








కోట నందూరు **(అక్షర విజేత):** కోటనందూరు పరిసరాల గ్రామీణ ప్రాంత ప్రజల సౌలభ్యం కోసం మెరుగైన వైద్యం అందించేందుకు సహస్ర హాస్పిటల్ ప్రారంభించినట్లు డాక్టర్ మాతిరెడ్డి రామకృష్ణ, డాక్టర్ తంగేటి రామసత్యనారాయణమూర్తి తెలియజేశారు. కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరులో హాస్పిటల్ లో అన్ని విభాగాలను ఎస్సై టి రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యవసర వైద్యం అనగా పురుగుల మందు సేవించిన, పాము కాటుకు గురైన, ప్రమాదవశాత్తు గాయాలపాలైన ప్రాణాపాయం నుండి కాపాడి మెరుగైన వైద్యం అందించేందుకు 24 గంటలు అందుబాటులో ఉంటామని, పట్టణ ప్రాంతాలకు వెళ్లకుండా అన్ని సదుపాయాలతో ఇక్కడ ఆసుపత్రిని ఏర్పాటు చేశామని తెలియజేశారు. మరియు ప్రాథమిక కంటి ఆసుపత్రి ను కూడా ఏర్పాటు చేశామని తక్కువ రేట్లకే కంటి పరీక్షలు నిర్వహించి తక్కువ ధరలలో కళ్లద్దాలు ఇవ్వగలమని, కంటి ఆపరేషన్ అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా శస్త్ర చికిత్సలు చేయిస్తామని తెలియజేస్తూ ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకొని మాకు సహకరించాలని తెలియజేశారు.

## బొప్పూడి గ్రామం వద్ద పేకాట దందా పట్టివేత..



బొప్పూడి **(అక్షర విజేత):** చిలకలూరిపేట రూరల్ పోలీసులు బొప్పూడి గ్రామ పరిధిలోని జాతీయ రహదారి (-16) సమీపంలో పేకాట (కోత ముక్క) ఆట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను ముట్టడించి పట్టుకున్నారు. ఈ కార్యక్రమాన్ని రూరల్ పోలీస్ స్టేషన్ సబ్ఇన్స్పెక్టర్ జి. అనీల్కుమార్ నేతృత్వంలో పోలీసులు నిర్వహించారు. పోలీస్ సిబ్బంది సహకారంతో చేసిన దాడిలో, పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి 17,550 రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు.

## కోటనందూరు సచివాలయంలో గ్రామీణ ఉపాధి హామీ గ్రామసభ....









కోట నందూరు **(అక్షర విజేత):** కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరు సచివాలయం 2లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో పి వెంకటనారాయణ, ప్రముఖ వ్యాపారవేత్త తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు వెలగా వెంకట కృష్ణారావు, మాజీ సర్పంచ్ బోడపాటి సత్యనారాయణలు విచ్చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గ్రామంలో 2025- 26 సంవత్సరంకు సంబంధించి పనులు గుర్తించామని, ఈ పనులు ఖరీఫ్ పంటల తర్వాత ప్రారంభిస్తారని తెలియజేశారు. పంట కాలువలు, స్మశాన వాటిక అభివృద్ధి, మొక్కల పెంపకం, ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం, పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం, అంగన్వాడి కేంద్రం నిర్మాణం, చెరువులు, పుంత రోడ్లు మొదలగు పనులు చేపట్టుటకు తీర్మానం చేసినట్లు తెలియజేశారు. ప్రతి ఉపాధి కూలీ ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని, డబ్బులు పడని వారు మండల కార్యాలయమునకు వెళ్లి తనిఖీ చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ చైర్మన్ చంద్రక శ్రీను, ఏపీవో రాజగోపాల్, అంకారెడ్డి వెంకట రమణ, నందిక జాన్ విక్టర్, ఫీల్డ్ అసిస్టెంట్ శివ, ఉపాధి హామీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పలరాజుపేట గ్రామంలో ఘణముగా శ్రీ మరిడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవములు...



కాకినాడ జిల్లా, **(అక్షర విజేత):** తుని నియోజకవర్గం, కోటనందూరు మండలం, అప్పలరాజుపేట గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ మరిడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవములు ఘనంగా నిర్వహించారు. ఉదయము నుండి గ్రామంలో ఉన్న ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి అమ్మవారికి పసుపు కుంకుమలతో పాటు ఉపారాలు సమర్పించారు. గ్రామమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గ్రామమంతా రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఘనముగా బాణసంచా కాల్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ మా గ్రామంలో శ్రీ మరిడిమాంబ అమ్మవారిని పూజించుట అనాదిగా వస్తున్న ఆచారం అని ప్రతి సంవత్సరము నాగుల చవితి అనంతరం మొదటి గురువారం ఈ పండుగను నిర్వహిస్తామని, మా గ్రామానికి సంబంధించిన వారు దేశ విదేశాల్లో ఉన్న ఇక్కడికి వచ్చి అమ్మవారిని ఈరోజు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిస్తారని, అలాగే మిత్రులు బంధువులను శ్రేయోభిలాషులను పిలుసుకొని గ్రామం అంతా ఐక్యతతో ఈ పండగలు నిర్వహించుకుంటామని, తెలియజేశారు. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో మొదటి రోజు బుర్రకథ రెండో రోజు డీజే డాన్స్ బేబీ డాన్స్ మూడో రోజు సత్య హరిచంద్ర పౌరాణిక నాటకం మరియు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుర్ల సావిత్రి సింహాద్రి, భీమిరెడ్డి అప్పలనాయుడు, బంగారు సూర్య ప్రకాష్, భీమిరెడ్డి జగదీష్, పోతల శ్రీనివాస్ పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన స్వర్ణముఖి పెట్రోలియం (పెట్రోల్ బంక్) ను ప్రారంభించిన నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు , శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్



బోయపాలెం **(అక్షర విజేత):** యడ్లపాడు మండలం బోయపాలెం గ్రామం హైవే రోడ్డు పై నూతనంగా స్వర్ణముఖి పెట్రోలియం (పెట్రోల్ బంక్) నూతన ప్రారంభోత్సవ కార్యక్రమములో ముఖ్య అతిధులుగా నరసరావుపేట పార్లమెంటు సభ్యులు శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయలు , శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ పాల్గొని పెట్రోల్ బంక్ ను ప్రారంభించడం జరిగింది. ముందుగా పూజా కార్యక్రమం పూర్తి చేసి పెట్రోల్ బంక్ పంపులను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్వాలిటీ - క్వాంటిటీ విషయంలో రాజీ పడకుండా కస్టమర్లకు సక్రమంగా అందిస్తే, పెట్రోల్ బంకు ఊరికి ఎంత దూరం ఉన్నా వారు తప్పక అక్కడికే వచ్చి ఆయిల్ కొనుగోలు చేస్తారని అన్నారు. కస్టమర్లు నాణ్యత తప్పక గమనిస్తారని మీరు అది పాటిస్తూ ఈ వ్యాపారంలో దినదినాభివృద్ధి చెందాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ బంక్ యజమానులు భారతీ రాజా శివనాగమోహన్ రావు , వెంకటాచలం, గంగాధర్ రావు , రావూరి నాగేశ్వరరావు కు శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తేళ్ళ సుబ్బారావు గోల్కొండ హెటల్స్ అధినేత నడికట్టు రామిరెడ్డి సోమేపల్లి వెంకటసుబ్బయ్య , గొట్టిపాటి సాంబశివరావు , పమిడి శ్రీనివాస్ మండెపూడి శ్రీను ఆలోకం శ్రీను , మాకినేని కృష్ణమూర్తి , నంబూరి శివరామకృష్ణ , ఆలోకం భూషయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐసీసీ వరల్డ్ కప్ ఛాంపియన్ శ్రీ చరణికి స్వరాష్ట్రంలో అపూర్వ స్వాగతం

**ఐసీసీ మహిళల వన్డే వరల్డ్ కప్ 2025 విజేతగా నిలిచిన భారత జట్టులో కీలక పాత్ర పోషించి తొలిసారిగా స్వరాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ కు వచ్చిన అంతర్జాతీయ క్రికెటర్ శ్రీ చరణ్ కి అపూర్వమైన స్వాగతం లభించింది**

**సీనియర్స్ కష్టం కనపడలేదు వాళ్ల కష్టం వల్లే మేమే కనబడుతున్నాము**

**ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రోత్సాహం, మద్దతు మరువలేనిది**

**ఇండియన్ వుమెన్స్ క్రికెటర్ శ్రీచరణి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని చిన్నికి ప్రత్యేక ధన్యవాదాలు**

**సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లకు ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని కృతజ్ఞతలు**

**త్వరలో మహిళ క్రికెట్ అకాడమీ ప్రారంభం ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని వెల్లడి**

మంగళగిరి **(అక్షర విజేత) :** మంగళగిరి స్టేడియంలో ఏసీఏ తరుపున శ్రీచరణి మీడియా సమావేశం ఇండియన్ వుమెన్స్ క్రికెట్ లో మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ ప్లేయర్స్ కష్టం, అనుభవం తమకు ఎంతో గానో ఉపయోగపడ్డాయి. వారి కష్టం కనబడలేదు వాళ్ల కష్టం వల్లే ఇండియన్ వుమెన్స్ క్రికెట్ కనబడుతుందని ఇండియా వుమెన్ క్రికెట్ ప్లేయర్ శ్రీచరణి అన్నారు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన ఆధ్వర్యంలో మహిళా క్రికెట్ వరల్డ్ కప్ విజేత, టీమిండియా సభ్యురాలైన తెలుగమ్మాయి శ్రీచరణి శుక్రవారం ఉండవల్లిలో సీఎ చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లను మర్యాదపూర్వకంగా కలిసింది. అనంతరం మంగళగిరి క్రికెట్ స్టేడియంలో ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబు, ఇండియా వుమెన్స్ క్రికెట్ మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించింది.

### ఈ సందర్భంగా శ్రీచరణి మాట్లాడుతూ

తనకి రెండున్నర కోట్ల రూపాయల నగదు, గ్రూప్ వన్ ఉద్యోగం, కడపలో 1000 చ.గ. స్థలం కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, క్రికెట్ గేమ్ ప్రోత్సహిస్తూ, వుమెన్స్ క్రికెటర్స్ అండగా నిలబడి మద్దతు తెలుపుతున్న మంత్రి నారా లోకేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన క్రికెట్ జీవితంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రోత్సాహం మరువలేనిదంటూ ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్ (చిన్ని) కి ధన్యవాదాలు తెలిపారు. ఏసీఏ సపోర్ట్ లేకపోతే ఈ స్టేజ్ వరకు వచ్చేదాన్ని కాదని స్పష్టం చేశారు. ఏసీఏ సపోర్ట్ తోనే అంత బాగా ఆడగలిగానన్నారు. ఏసీఏ లో శిక్షణ తీసుకున్నానన్నారు. ప్రొఫిషనల్ క్రికెట్ ఆడటం మొదలు పెట్టిన ఐదేళ్ల తర్వాత ఇండియా టీమ్ లో స్థానం లభించిందన్నారు. క్రికెట్ కంటే ముందు కో-కో ఆడేదాన్ని తెలిపారు. తన క్రికెట్ కెరియర్ లో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొలేదన్నాతెలిపారు. ఏసీఏ తోడుగా వుండటంతో ఎక్కడ ఏ విషయంగా ఇబ్బందిగా అనిపించలేదన్నారు. ఏసీఏ రాష్ట్రంలో మహిళ క్రికెట్ ను చాలా బాగా ప్రోత్సహిస్తుందని స్పష్టం



చేశారు. రాష్ట్ర ప్రజలు, క్రికెట్ అభిమానుల మద్దతు, ప్రార్థనల వల్ల ఇండియా వుమెన్స్ క్రికెట్ టీమ్ విశ్వవిజేతగా నిలిచిందన్నారు. తను పేరు ప్రఖ్యాతలు గురించి ఏనాడు ఆలోచించలేదని, తన పని తాను చేసుకుంటు వెళ్లినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా తన ప్రతిభను మరింత మెరుగుపర్చుకుని శక్తి వంచన లేకుండా ఆడతానన్నారు. వరల్డ్ కప్ సమయంలో టీమ్ సభ్యులందరం ఫైనల్స్ ఆడాలనే సంకల్పంతో ప్రయత్నించినట్లు తెలిపారు. అయితే వరల్డ్ కప్ లో చాలా సమస్యలు ఎదుర్కొన్నాము కొన్ని మ్యాచులు వరుసగా ఓడిపోవటం జరిగిందని ఆ తర్వాత తిరిగి నిలబడి ఫైనల్ లో విజయం సాధించటం జరిగిందన్నారు. వరల్డ్ కప్ సాధించి కప్ ను తమ చేతుల్లోని



తీసుకున్నప్పుడు అందరికి ఆనంద భాష్పాలు వచ్చినట్లు తెలిపారు. వరల్డ్ కప్ అందుకోవటం తమ జీవితాల్లో మర్చిపోలేని ఒక అనుభూతి అంటూ చెప్పారు. సౌతాఫ్రికా తో ఫైనల్ ఆడే సమయంలో ఎలాంటి ఒత్తిడి ఎదుర్కొలేదని, ఆహ్లాదకర వాతావరణంలో ఆడినట్లు తెలిపారు. గల్లీ క్రికెట్ తోనే తన క్రికెట్ జర్నీ స్టార్ట్ అయిందన్నారు. తన మావయ్య క్రికెట్ అంటే వున్న ఇష్టంతో ఆయన తనకి క్రికెట్ ఆడటం నేర్పించారన్నారు. తన ఫ్యామిలీ సపోర్ట్ తోనే క్రికెట్ ఆడుతున్నట్లు శ్రీచరణి తెలిపింది. అయితే తన తండ్రి తాను క్రికెట్ ఆడేందుకు ఒప్పుకోవటానికి కొంత సమయం పట్టిందని, అంతకు ముందు అథ్లెటిక్స్ చేసే దాన్ని అని తెలిపారు. అటు నుంచి క్రికెట్ వైపుకి వెళ్లటానికి నాన్న ఆలస్యంగా ఒప్పుకున్నారని..తన ఫ్యామిలీ మద్దతు వల్లే క్రికెట్ ఆడగలుతున్నానని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీను కలవటం ఇండియ వుమెన్స్ క్రికెటర్స్ లో ఎంతో స్ఫూర్తి నింపిందన్నారు. ఇది ప్రారంభం మాత్రమే, కెరియర్ చాలా వుందని జీవితంలో రిలాక్స్ కావొద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మోటివేషన్ అందించారని తెలిపారు. అదే విధంగా సీఎం చంద్రబాబు నాయుడు ఇక్కడితో ఆగొద్దు, సాధించాల్సింది చాలా ఉంది, చాలా చేయగలవు అంటూ స్ఫూర్తి నింపారని తెలిపారు. పీఎం నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లను కలవటం చాలా సంతోషంగా వుందన్నారు. వాళ్లు తనపై వుంచుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా ప్రయత్నం చేస్తానన్నారు. ఇలాంటి పెద్దలను కలవటం వారి నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నట్లు తెలిపారు. తనకి బెస్ట్ అప్రిసేషన్ ఆర్.ఆశ్విన్ నుంచి అందిందన్నారు. వరల్డ్ కప్ కు ముందు వైజాగ్ లో లోకేష్ తో జరిగిన ఇంటరాక్షన్ తమలో మంచి ఆత్మవిశ్వాసాన్ని పెంచిందన్నారు. క్రికెట్ ఆడపిల్లలను ఆడొద్దనే తల్లిదండ్రులు వున్నారనుకోవటం లేదన్నారు. గతంతో పోల్చుకుంటే చాలా మార్పు వచ్చిందన్నారు. తనకి చాలా మంది కాల్



చేసి వాళ్ల అమ్మాయిలు క్రికెట్ లో కెరియర్ ఎలా స్టార్ట్ చేయాలో అడుగుతున్నారని..వాళ్లు అలా కాల్ చేసి అడుగుతున్నందుకు చాలా సంతోషంగా వుందన్నారు. డబ్ల్యూపిఎల్ ఆక్షన్ లో రూ.55 లక్షలకు డిసి తనని తీసుకున్నప్పుడు తన జీవితం మలుపు తిరిగిందనే నమ్మకం కలిగిందన్నారు. ఈ అవకాశం వదిలిపెట్టకుండా తానెంటో నిరూపించుకోవాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపరు.



### త్వరలోనే మహిళ క్రికెట్ అకాడమీ

ఇండియన్ వుమెన్ క్రికెటర్ శ్రీచరణి రాష్ట్రంలో రాబోయే వుమెన్స్ క్రికెటర్స్ కి ఆదర్శంగా నిలిచిందని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్ అన్నారు. ఏసీఏ తరుపున మహిళ క్రికెట్ అకాడమీ ప్రారంభించబోతున్నట్లు ప్రకటించారు. శ్రీచరణి కి త్వరోలనే ఏసీఏ తరుపున ఘనంగా సన్మానించటంతోపాటు ప్రోత్సహక బహుమతి కూడా అందిస్తామన్నారు ఉండవల్లి లోని సీఎం చంద్రబాబు, విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లను ఏసీఏ ఆధ్వర్యంలో శ్రీచరణి కలవటం జరిగిందన్నారు. అలాగే సీఎం చంద్రబాబు, శ్రీ చరణి తో మాట్లాడి ఆమె కుటుంబ వివరాలు, క్రికెట్ కెరియర్ గురించి అడిగి తెలుసుకున్నారని చెప్పారు. తొలిసారిగా ఇండియ మహిళ క్రికెట్ జట్టు వరల్డ్ కప్ సాధించింది..ఈ టీమ్ లో ఏపీకి చెందిన శ్రీచరణి ఆడటం రాష్ట్ర ప్రజలకు ఎంతో గర్వకారణమన్నారు శ్రీ చరణికి రెండున్నర కోట్లు నజరానా, గ్రూప్ వన్ ఉద్యోగం, కడపలో ఇంటి స్థలం ప్రకటించినందుకు సీఎం చంద్రబాబుకు ఏసీఏ తరుపున ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే శ్రీచరణికి భవిష్యత్తులో ఎలాంటి ఆర్థిక ఇబ్బంది లేకుండా చూస్తామని..తను మాత్రం కెరియర్ పై దృష్టి పెట్టాలని సూచించినట్లు తెలిపారు. వరల్డ్ కప్ విజేత అయిన ఇండియ టీమ్ సభ్యురాలుగా శ్రీచరణి వుండటం ఎంతో గర్వంగా వుందన్నారు. శ్రీ చరణిను ఆదర్శంగా తీసుకుని రాష్ట్రంలో ఎంతో మహిళలు క్రికెట్ రంగంలో రాణించాలని ఆకాంక్షించారు. ఇండియ వుమెన్ క్రికెట్ మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ నేతృత్వంలో వరల్డ్ కప్ లో రెండు సార్లు ఫైనల్స్ ఆడిందని గుర్తు చేశారు. ఏసీఏ మహిళ కోచ్ గా మిథాలీ రాజ్ వుండటం ఏపీలో వున్న వుమన్ క్రికెట్ ప్లేయర్ గర్వంగా ఫీల్ అవుతున్నారన్నారు. ఏసీఏ తరుపున మహిళ క్రీడాకారులకు ప్రోత్సహించే విధంగా వైజాగ్ లో మిథాలీ రాజ్ పేరుతో ఒక స్టాండ్ ప్రారంభించటం జరిగిందని.... మిథాలీ రాజ్ మహిళ క్రికెట్ ఈ దశకు చేరుకోవటానికి ఎంతోగానో కృషి చేసిందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ కోశాధికారి దండమూడి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బి.విజయకుమార్, అపెక్స్ కౌన్సిల్ మెంబర్ అస్కార్ వినోద్ కుమార్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో రాష్ట్ర ఖాతాలో అవినీతి జమ.. అభివృద్ధి మమా. : మాజీమంత్రి ప్రత్తిపాటి

చిలకలూరిపేట **(అక్షర విజేత):** డెవలప్ మెంట్ అంటే 16 నెలల జైల్ ట్రీట్మెంట్, పదితరాలకు సరిపడా సెటిల్మెంట్ కాదు జగన్ : ప్రత్తిపాటి రాష్ట్రానికి అంతా తానే చేస్తే ప్రజలు 11తో ఎందుకు సత్కరించారో, ప్రతిపక్ష హొదా అడుక్కునే స్థాయికి ఎందుకు దిగజార్చారో జగనే చెప్పాలి : ప్రత్తిపాటి. ప్రజల, ప్రభుత్వ ఆస్తులు దోచేసే చీకటి జీవోలు.. చట్టాలు జగన్ క్రెడిట్లో భాగాలే. : ప్రత్తిపాటి వేలకోట్ల ఇసుకదోపిడీ.. జే బ్రాండ్ మద్యం.. జే ట్యాక్స్ దెబ్బకు పరిశ్రమల పలాయనం జగన్ ఘనతలే : ప్రత్తిపాటి. డాచోర్ జగన్ క్రెడిట్ చోరీ అంటుంటే వైసీపీ శ్రేణులే నివ్వెర పోతున్నాయి "జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ఖాతాలో అంతులేని అవినీతి, అప్రతిష్ట జమ అయితే.. అభివృద్ధి మమా అన్న విధంగా జరిగింది. ఆయనకు, వైసీపీనేతలకు తమ ఖాతాల్లో అంతులేని అవినీతి సంపద జమైతే, రాష్ట్రానికి, ప్రజలకు మాత్రం ఎప్పటికీ పూడ్చలేని భారీనష్టం జరిగింది. ప్రజాసంక్షేమం నేతిబీరలో నెయ్యి చందంగా అమలైంది. ఐదేళ్లలో నూరేళ్లకు సరిపడా నష్టాన్ని, విధ్వంసాన్ని రాష్ట్రానికి ప్రజలకు కానుకగా ఇచ్చిన క్రెడిట్ జగన్ కే సాధ్యమైంది. క్రెడిట్ చోరీ గురించి జగన్ మాట్లాడుతుంటే ప్రజలతో పాటు వైసీపీశ్రేణులే నివ్వెరపోతున్నాయి. తండ్రి పాలనలో లక్షలకోట్లు కొల్లగొట్టిన బడా చోర్.. క్రెడిట్ చోరీ అంటుంటే ప్రజలు నివ్వెరపోతున్నారు. అంగుళం భూమి.. అరపైసా నిధులు ఇవ్వకుండా విమానాశ్రయాలు, పోర్టులు



నిర్మించడం కలల సామ్రాజ్యంలోనే సాధ్యమవుతుందని, డెవలప్ మెంట్ అంటే 16 నెలల జైల్ ట్రీట్మెంట్, పదితరాలకు సరిపడా ప్రజాధనం సెటిల్మెంట్ కాదనే వాస్తవాన్ని జగన్ గ్రహిస్తే మంచిది.. నూరేళ్లకు సరిపడా నష్టమే జగన్ చేసిన అభివృద్ధి ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి నూరేళ్లకు సరిపోయే నష్టమే జగన్ చేసిన అభివృద్ధి. ప్రజల, ప్రభుత్వ ఆస్తులు దోచేసే చీకటి జీవోలు.. చట్టాలు జగన్ క్రెడిట్లో భాగాలే. వేలకోట్ల ఇసుకదోపిడీ.. జే బ్రాండ్ మద్యం.. జే ట్యాక్స్ ధాటికి పరిశ్రమల పలాయనం జగన్ ఖ్యాతే. స్వప్రయోజానాలు పణంగా పెట్టి పొరుగు రాష్ట్ర నాయకులతో ములాఖత్ లు..ఏపీ సాగునీటి ప్రాజెక్టుల తాకట్లు జగన్ చలవే. .. నా అంటూ నమ్మిన ఎస్సీ,ఎస్టీల నోట్లో మట్టి కొట్టి. బీసీలు, మైనారిటీల బతుకుల్లో నిప్పులు పోయడం జగన్ గొప్పతనమే రాష్ట్రానికి అంతా తానే చేస్తే ప్రజలు 11తో ఎందుకు సత్కరించారో, ప్రతిపక్ష హొదా అడుక్కునే స్థాయికి ఎందుకు దిగజార్చారో జగనే చెప్పాలి. ఎన్నికల ఫలితాల తర్వాత నా అక్కచెల్లెమ్మలు, అన్నదమ్ములు అన్యాయం చేశారని, బటన్ నొక్కుడుతో అందించిన డీబీటీ సాయం ఏమైందంటూ గుండెలు బాదుకుంది జగన్ కాదా? చంద్రబాబుకు, ప్రభుత్వానికి మంచిపేరు రాకూడదన్న దుగ్ధతో జగన్ మాట్లాడుతున్నాడు గూగుల్ డేటా సెంటర్ తో రాష్ట్రానికి ఎలాంటి ఉపయోగం లేదని తన అవినీతి మీడియాలో, పార్టీ సోషల్ మీడియాలో ప్రచారం చేయించింది జగన్ కాదా? డేటాకు మైండ్ అప్లై చేస్తే ఏఐ అవుతుందన్నప్పుడే జగన్ కు దూరంగా ఉండాలని వైసీపీనేతలు, ప్రజలు గ్రహించారు. మొక్కుబడిగా చేపట్టిన 'అన్నదాతలకు అండగా' షో అట్టర్ ఫ్లాప్ అయినా, పెయిడ్ ఆర్టిస్టుల ప్రదర్శన నీరుగారినా జగన్ మతిభ్రమణానికి బ్రేకులు పడలేదని, చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి మంచి పేరు రాకూడదన్న దుగ్ధతో జగన్ సోయి లేకుండా మాట్లాడుతున్నాడని సొంతపార్టీ నేతలే చెవులు కొరుక్కుంటున్నారు. అనుకూల మీడియాతో, పార్టీ కార్యక్రమాల్లో గొప్పలు చెప్పుకోవడం తప్ప, అసెంబ్లీకి వచ్చి నోరు తెరిచే ధైర్యం జగన్ కు లేదని ప్రజలకు అర్థమైంది." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో ఎద్దేవాచేశారు.

## విజలాపురం నందు న్యాయ అవగాహన సదస్సు

**ముఖ్యఅతిథిగా అడిషనల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి వరుణ్ తేజ్**




రామకుప్పం **(అక్షర విజేత):** మండల పరిధిలోని విజిలాపురం నందు జాతీయ న్యాయ సేవ దినోత్సవం సందర్భంగా కేజీబీవీ హై స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ విజాలాపురం నందు న్యాయ అవగాహన సదస్సు కుప్పం మండల న్యాయ సేవా అధికారి సంస్థ ద్వారా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కుప్పం అడిషనల్ సివిల్ న్యాయమూర్తి వరుణ్ తేజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 9న జాతీయ సేవా దినోత్సవం జరుపుకుంటుందని నవంబర్ 9, 1995 న అముల్లో లోకి వచ్చిన 1987 నాటి న్యాయ సేవాధికారుల చట్టం ఆమోదం పొందినందుకు గౌరవ సూచికంగా ఈ తేదీని నిర్ణయించారాని న్యాయం పొందడం అనే ది సంపన్నులకు మాత్రమే కాకుండా అనగారిన మరియు పేదలనేపద్యాల నుండి వచ్చిన సహా అన్ని పౌరులకు హామీ ఇవ్వడంతో ఈ దినోత్సవాన్ని పాటించడం ఒక ముఖ్యమైన మైలురాయని తెలిపారు అదేవిధంగా విద్యార్థునులుకు, పి ఓ సి ఎస్ ఓ, చట్టంపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కుప్పం పారా లీగల్ వాలంటరీ మహేష్ సెల్వం కోర్ట్ సిబ్బంది రాజా హరి ఉపాధ్యాయులు స్వాతి లలిత మరియు విద్యార్థినులు పాల్గొన్నారు

## నూతన వస్త్ర వేడుకల్లో పాల్గొన్న జంపాల



మైలవరం విజయవాడ **(అక్షర విజేత):** రూరల్ రిపోర్టర్ ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం గ్రామం లో మూళ్ళ పూడి వెంకట గోపాలకృష్ణ ,అన్నపూర్ణ ,కుమార్తె నూతన వస్త్ర బహుకరణ వేడుకలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య,పాల్గొన్నారు. శుక్రవారం నాడు ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ స్వర్ణ వేదిక నందు జరిగిన నూతన వస్త్ర బహువరణ వేడుకలో పాల్గొని చిరంజీవిలు,అమృత వర్షిని, రితీష్ణ లకు అక్షింతలు వేసి రితీష్ణఆశీర్వదించారు. వారి కుటుంబ సభ్యులు ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పి.కొట్టం రెవెన్యూ గ్రామంలో రాగులు కోత అనంతరం యాజమాన్యం మరియు నిల్వ ల మీద యాజమాన్యం ట్రైనింగ్ కార్యక్రమం....



కోట నందూరు **(అక్షర విజేత):** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం పి.కొట్టాం గ్రామంలో జాతీయ ఆహార భద్రత న్యూట్రిషన్ మిషన్ లో భాగంగా రాగులు మీద కోత అనంతరం యాజమాన్యం మరియు నిల్వల మీద యాజమాన్యం ట్రైనింగ్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం , పెద్దాపురం ఇంచార్జ్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ బుల్లిబాబు మాట్లాడుతూ జాతీయఆహార భద్రత న్యూట్రిషన్ మిషన్ లో భాగంగా సామూహిక ప్రదర్శన క్షేత్రం (సిడి)- రాగి ఇందుగపల్లి , బిళ్ళనందూరు మరియు పి.కొట్టం గ్రామంలో నిర్వహించడం జరుగుతుంది. రాగి సాగు చేసే పద్ధతులు గురించి రైతులు అందరకు చెప్పడం జరిగింది . ఇప్పుడు ఉన్న పరిస్థితిలో రాగి అవసరం ఎంతో గాను ఉన్నది అని చెప్పారు . రాగులు పండించునంపుడు కోత కోసిన తరువాత రాగులకు బాగా నిల్వ చేసుకోవడం గురించి మరియు రాగి డిమాండ్ గురించి తెలియపలిచారు . అలాగే ఈ కార్యక్రమంలో తుని డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు కె.జె. చంద్రశేఖర్ మాట్లాడుతూ అపరాల సాగు గురించి వివరించడం జరిగింది అలాగే టార్పాలిన్స్ 50% సబ్సిడీ మీద వస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు జగ్గ అప్పారావు మరియు సురేష్ , వి హెచ్ ఏ శ్రీను , ఎం పి ఈ ఓ లు రాజేష్ , మోహన్ మరియు గ్రామ నాయకులు జానీ , బాబ్జీ వెంకటరమణ మరియు రైతులు పాల్గొన్నారు.

## వందేమాతరం గేయం 150 సంవత్సరాలు...



కోటనందూరు **(అక్షర విజేత):** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరుమండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు వందేమాతర గేయం 150 సంవత్సరములు అయిన సందర్భంగా గేయ రచయిత అయిన బకించంద్ర చటర్జీ వారిని స్మరించు కోవటం జరిగింది. మరియు వందేమాతరం ఆలపించడమైనది. ఈ కార్యక్రమము మండల పరిషత్ అభివృద్ధి అధికారి అయిన పి.వెంకట నారాయణ అద్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమము ఎస్. జయరాం(డిప్యూటీ ఎంపీడీవో), ఎంజీ ఎన్ ఆర్ ఈ జి ఎస్ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది, విద్యాశాఖ సిబ్బంది మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

అక్షర విజేత

శనివారం- 08 - నవంబర్- 2025

# వేరే గ్రూప్ రక్తం ఎక్కిస్తే ఏం జరుగుతుంది..? కనిపించే లక్షణాలు ఇవే..

రక్తం మన శరీరంలో ఒక ముఖ్యమైన భాగం. మానవ శరీరంలో వేర్వేరు రక్త గ్రూపులు ఉంటాయి. కొన్నింటికి %ూా%ం ఉన్నవారి నుండి రక్తం ఎక్కించబడుతుంది. మరికొన్నింటికి ఇది సరిపోదు. కానీ, %దీ%ం రక్తం ఉన్న వ్యక్తికి రక్తమార్పిడి చేస్తే ఏం జరుగుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ఒక వ్యక్తి బ్లడ్ గ్రూప్‌కు బదులుగా మరొక బ్లడ్ గ్రూపు నుండి రక్తమార్పిడి పొందితే వారికి ఏం జరుగుతుంది? ఆ వ్యక్తి చనిపోతాడా? దీని వెనుక ఉన్న వాస్తవం ఏంటో ఇక్కడ చూద్దాం. ప్రతి వ్యక్తి బ్లడ్ గ్రూపు అతని యాంటిజెన్లు, ప్రతిరోధకాల ఆధారంగా నిర్ణయించబడుతుంది. అమెరికన్ రెడ్ క్రాస్ ప్రకారం, %ూా%ం రక్తం ఉన్నవారి రక్తంలో %ూా% యాంటిజెన్లు, యాంటీ-%దీ% యాంటీబాడీలు ఉంటాయి. అదేవిధంగా %దీ%ం రక్తంలో దీనికి విరుద్ధంగా %దీ% యాంటిజెన్లు, యాంటీ-%ూా% యాంటీబాడీలు కనిపిస్తాయి. ఇప్పుడు వేరే రక్త గ్రూపును వేరొకరి శరీరంలోకి ఎక్కిస్తే ఏం జరుగుతుంది అనే ప్రశ్నకు వద్దాం. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ప్రకారం, ఒక %ూా%ం వ్యక్తికి పొరపాటున %దీ%ం రక్తం ఇస్తే అతని రక్తంలో ఉన్న యాంటీ- యాంటీబాడీలు మార్పిడి చేయబడిన %దీ% రక్తం %దీ% యాంటిజెన్‌పై దాడి చేస్తాయి. దీని వలన ఎర్ర రక్త కణాలు పగిలిపోతాయి. ఈ మొత్తం ప్రక్రియను వైద్య భాషలో అక్యూట్ హిమోలిటిక్ ట్రాన్స్‌ఫ్యూజన్ రియాక్షన్ (%ూాఱ=%) అంటారు.సమస్య ఏంటంటే..ఇది అనేక సమస్యలకు దారితీస్తుందని నిపుణులు, వివిధ వైద్య సంస్థలు పేర్కొంటున్నాయి. ఈ పరిస్థితి నిమిషాల్లోనే తీవ్రమవుతుంది. రోగులు అధిక జ్వరం, చలి, ముదురు మూత్రం, వెన్నునొప్పి, తక్కువ రక్తపోటు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలను అనుభవిస్తారు. చాలా సందర్భాలలో వైద్యులు మందులతో పరిస్థితిని నియంత్రించగలిగినప్పటికీ, సమస్యల ప్రమాదం తగ్గదు. రక్త మార్పిడికి ముందు ప్రతి ఆసుపత్రిలో క్రాస్-మ్యాచింగ్ నిర్వహిస్తారు. ఇక్కడ రోగి, దాత రక్తం అనుకూలతను పరీక్షిస్తారు. ఈ ప్రక్రియలో ఏదైనా సమస్య కనిపిస్తే, రక్త మార్పిడి ఆపేస్తారు. సరళంగా చెప్పాలంటే, ఏదైనా సరికాని రక్త టైపింగ్‌ను నివారించడానికి, దాత నుండి రోగికి రెండుసార్లు చెక్ చేసిన తర్వాత మాత్రమే నమూనాలు క్లియర్ చేయబడతాయి.వేరే గ్రూప్ రక్తం ఎక్కిస్తే ఏం జరుగుతుంది..? కనిపించే లక్షణాలు ఇవే.. రక్తం మన శరీరంలో ఒక ముఖ్యమైన భాగం. మానవ శరీరంలో వేర్వేరు రక్త గ్రూపులు ఉంటాయి. కొన్నింటికి ఉన్నవారి నుండి రక్తం ఎక్కించబడు తుంది. మరికొన్నింటికి ఇది సరిపోదు. కానీ, రక్తం ఉన్న వ్యక్తికి




రక్తమార్పిడి చేస్తే ఏం జరుగుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ఒక వ్యక్తి బ్లడ్ గ్రూప్‌కు బదులుగా మరొక బ్లడ్ గ్రూపు నుండి రక్తమార్పిడి పొందితే వారికి ఏం జరుగుతుంది? ఆ వ్యక్తి చనిపోతాడా? దీని వెనుక ఉన్న వాస్తవం ఏంటో ఇక్కడ చూద్దాం.పతి వ్యక్తి బ్లడ్ గ్రూపు అతని యాంటిజెన్లు, ప్రతిరోధకాల ఆధారంగా నిర్ణయించబడుతుంది. అమెరికన్ రెడ్ క్రాస్ ప్రకారం, %ూా%ం రక్తం ఉన్నవారి రక్తంలో %ూా% యాంటిజెన్లు, యాంటీ- యాంటీబాడీలు ఉంటాయి. అదేవిధంగా %దీ%ం రక్తంలో దీనికి విరుద్ధంగా %దీ% యాంటిజెన్లు, యాంటీ-%ూా% యాంటీబాడీలు కనిపిస్తాయి. ఇప్పుడు వేరే రక్త గ్రూపును వేరొకరి శరీరంలోకి ఎక్కిస్తే ఏం జరుగుతుంది అనే ప్రశ్నకు వద్దాం. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ప్రకారం, ఒక %ూా%ం వ్యక్తికి పొరపాటున %దీ%ం రక్తం ఇస్తే అతని రక్తంలో ఉన్న యాంటీ-%దీ% యాంటీబాడీలు మార్పిడి చేయబడిన %దీ% రక్తం %దీ% యాంటిజెన్‌పై దాడి చేస్తాయి. దీని వలన ఎర్ర రక్త కణాలు పగిలిపోతాయి. ఈ మొత్తం ప్రక్రియను వైద్య భాషలో అక్యూట్ హిమోలిటిక్ ట్రాన్స్‌ఫ్యూజన్ రియాక్షన్ (%ూాఱ=%) అంటారు.సమస్య ఏంటంటే..ఇది అనేక సమస్యలకు దారితీస్తుందని నిపుణులు, వివిధ వైద్య సంస్థలు పేర్కొంటున్నాయి. ఈ పరిస్థితి నిమిషాల్లోనే తీవ్రమవుతుంది. రోగులు అధిక జ్వరం, చలి, ముదురు మూత్రం, వెన్నునొప్పి, తక్కువ రక్తపోటు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలను అనుభవిస్తారు. చాలా సందర్భాలలో వైద్యులు మందులతో పరిస్థితిని నియంత్రించగలిగినప్పటికీ, సమస్యల ప్రమాదం తగ్గదు. రక్త మార్పిడికి ముందు ప్రతి ఆసుపత్రిలో క్రాస్-మ్యాచింగ్ నిర్వహిస్తారు. ఇక్కడ రోగి, దాత రక్తం అనుకూలతను పరీక్షిస్తారు. ఈ ప్రక్రియలో ఏదైనా సమస్య కనిపిస్తే, రక్త మార్పిడి ఆపేస్తారు. సరళంగా చెప్పాలంటే,

ఏదైనా సరికాని రక్త టైపింగ్‌ను నివారించడానికి, దాత నుండి రోగికి రెండుసార్లు చెక్ చేసిన తర్వాత మాత్రమే నమూనాలు క్లియర్ చేయబడతాయి.వేరే గ్రూప్ రక్తం ఎక్కిస్తే ఏం జరుగుతుంది..? కనిపించే లక్షణాలు ఇవే.. రక్తం మన శరీరంలో ఒక ముఖ్యమైన భాగం. మానవ శరీరంలో వేర్వేరు రక్త గ్రూపులు ఉంటాయి. కొన్నింటికి ఉన్నవారి నుండి రక్తం ఎక్కించబడుతుంది. మరికొన్నింటికి ఇది సరిపోదు. కానీ, %దీ%ం రక్తం ఉన్న వ్యక్తికి రక్తమార్పిడి చేస్తే ఏం జరుగుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ఒక వ్యక్తి బ్లడ్ గ్రూప్‌కు బదులుగా మరొక బ్లడ్ గ్రూపు నుండి రక్తమార్పిడి పొందితే వారికి ఏం జరుగుతుంది? ఆ వ్యక్తి చనిపోతాడా? దీని వెనుక ఉన్న వాస్తవం ఏంటో ఇక్కడ చూద్దాం. ప్రతి వ్యక్తి బ్లడ్ గ్రూపు అతని యాంటిజెన్లు, ప్రతిరోధకాల ఆధారంగా నిర్ణయించబడుతుంది. అమెరికన్ రెడ్ క్రాస్ ప్రకారం, %ూా%ం రక్తం ఉన్నవారి రక్తంలో %ూా% యాంటిజెన్లు, యాంటీ-%దీ% యాంటీబాడీలు ఉంటాయి. అదేవిధంగా %దీ%ం రక్తంలో దీనికి విరుద్ధంగా %దీ% యాంటిజెన్లు, యాంటీ యాంటీబాడీలు కనిపిస్తాయి. ఇప్పుడు వేరే రక్త గ్రూపును వేరొకరి శరీరంలోకి ఎక్కిస్తే ఏం జరుగుతుంది అనే ప్రశ్నకు వద్దాం. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ప్రకారం, ఒక %ూా%ం వ్యక్తికి పొరపాటున %దీ%ం రక్తం ఇస్తే అతని రక్తంలో ఉన్న యాంటీ-%దీ% యాంటీబాడీలు మార్పిడి చేయబడిన %దీ% రక్తం యాంటిజెన్‌పై దాడి చేస్తాయి. దీని వలన ఎర్ర రక్త కణాలు పగిలిపోతాయి. ఈ మొత్తం ప్రక్రియను వైద్య భాషలో అక్యూట్ హిమోలిటిక్ ట్రాన్స్‌ఫ్యూజన్ రియాక్షన్ (%ూాఱ=%) అంటారు. సమస్య ఏంటంటే.. ఇది అనేక సమస్యలకు దారితీస్తుందని నిపుణులు, వివిధ వైద్య సంస్థలు పేర్కొంటున్నాయి. ఈ పరిస్థితి నిమిషాల్లోనే తీవ్రమవుతుంది. రోగులు అధిక జ్వరం, చలి, ముదురు మూత్రం, వెన్నునొప్పి, తక్కువ రక్తపోటు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలను అనుభవిస్తారు. చాలా సందర్భాలలో వైద్యులు మందులతో పరిస్థితిని నియంత్రించగలిగినప్పటికీ, సమస్యల ప్రమాదం తగ్గదు. రక్త మార్పిడికి ముందు ప్రతి ఆసుపత్రిలో క్రాస్-మ్యాచింగ్ నిర్వహిస్తారు. ఇక్కడ రోగి, దాత రక్తం అనుకూలతను పరీక్షిస్తారు. ఈ ప్రక్రియలో ఏదైనా సమస్య కనిపిస్తే, రక్త మార్పిడి ఆపేస్తారు. సరళంగా చెప్పాలంటే, ఏదైనా సరికాని రక్త టైపింగ్‌ను నివారించడానికి, దాత నుండి రోగికి రెండుసార్లు చెక్ చేసిన తర్వాత మాత్రమే నమూనాలు క్లియర్ చేయబడతాయి.

## సుప్రీమ్ కోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పుకు విరుద్ధంగా

# ఎస్సీ వర్గీకరణ చట్టం ను రూపొందించిన కూటమి ప్రభుత్వం

### మాదిగ జాతికి పెద్ద ద్రోహం చేస్తున్న చంద్రబాబు, కృష్ణ మాదిగ లు

### ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ , విద్యావేత్త న్యాయవాది చిలువూరు నాగ రాజు మాదిగ ధ్వజం.





మంగళగిరి (అక్షర విజేత) : సుప్రీం కోర్టు 7గురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం చారిత్రక తీర్పుకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం లోప భూయిష్టంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టాన్ని రూపొందించడం ముమ్మాటికి కోర్టు ధిక్కారమే అవుతుందని ఆంధ్రప్రదేశ్ ఎమ్మార్పీఎస్ లీగల్ సెల్ కన్వీనర్, న్యాయవాది చిలువూరు నాగరాజు మాదిగ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లోపభూయిష్ట వర్గీకరణ చట్టం దానికి ముందు అమలులో ఉన్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఆర్డినెన్సు వలన రాష్ట్రంలో మాదిగ జాతికి లక్షల మంది మాదిగ మాదిగ ఉప కులాలకు తీరని అన్యాయం చేస్తున్న చంద్రబాబు అన్యాయాన్ని ప్రశ్నించకుండా స్వజాతి ద్రోహానికి పాల్పడుతున్న మంద కృష్ణ ఇద్దరూ చరిత్రలో మాదిగ జాతి ద్రోహులుగా నిలిచిపోయారని ఆయన ఆరోపించారు. ఆంధ్ర ప్రదేశ్ లో చంద్రబాబు ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్సు, చట్టాలను లోపభూయిష్టంగా రూపొందించడం ద్వారా నిస్సిగ్గుగా సుప్రీం కోర్టు ధిక్కారానికి పాల్పడటం క్షమించరాని నేరమని నాగరాజు మాదిగ విమర్శించారు.పెద్ద మాదిగ గా నటించిన చంద్రబాబు పబ్బం గడిచాక మాదిగ జాతికి పెద్ద ఎత్తున మోసం చేయడం నమ్మక ద్రోహానికి పాల్పడటం కాదా అని నాగరాజు అన్నారు. సుప్రీమ్ కోర్టు మార్గ దర్శకాలకు విరుద్ధంగా మాదిగలకు చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా వచ్చిన వాటాలో కొంత భాగాన్ని ఎస్సీ ల్లో బాగా అభివృద్ధి చెందిన మాలలకు రోస్టర్ విధానంలో దోచిపెట్టడం మాదిగలపై చంద్రబాబు చేస్తున్న కుట్ర , నమ్మక ద్రోహానికి తార్కాణం నిలువెత్తు నిదర్శనం ఆయన ప్రశ్నించారు.కూటమి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన లోపభూయిష్ట వర్గీకరణ ఆర్డినెన్సు చట్టం రాష్ట్రంలో మొత్తం 59 ఉప కులాలను 3 ప్రధాన గ్రూపులుగా వర్గీకరించడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి కన్వీనర్ చిలువూరు. నాగ రాజు మాదిగ లేఖ రాస్తూ ఎస్సీ కులాల్లో గ్రూపులలో మాల ఉప కులం అంతర్గత బహిర్గత దోపిడీని అరికట్టాలని నాగ రాజు మాదిగ డిమాండ్ చేస్తూ ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి, ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి మరియు విద్యాశాఖ మంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి లకు ఫిర్యాదు చేయడం లేఖ రాయడం జరిగింది.

# కుష్టు వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే అంగవైకల్యం తప్పదు

### ఎయిమ్స్ చర్మ వ్యాధుల వైద్య విభాగ హెచ్ఓడి

### డాక్టర్ హరిత

### కుష్టు వ్యాధి నివారణకు ఈ నెల 17 నుంచి 30 వరకు ఇంటింటి సర్వే

### ఏఎన్ఎంలు, ఆశాలకు శిక్షణ

### గణపతి నగర్ లోని ఇందిరానగర్ అర్బన్ ప్రైమరీ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ అనూష ఆధ్వర్యంలో కార్యక్రమం




మంగళగిరి (అక్షర విజేత) : కుష్టు వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే అంగ వైకల్యం తప్పదని ఎయిమ్స్ వైద్యశాల డెర్మటాలజీ హెచ్ ఓ డి డాక్టర్ హరిత అన్నారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17 నుంచి 30 వ తేదీ వరకు కుష్టు వ్యాధి నిర్ధారణ శిబిరాలను నిర్వహించనున్నారు. శిబిరాల్లో పాల్గొననున్న ఆశాలు, ఏఎన్ఎం లు మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో ప్రతి ఇంటికి వెళ్లి లక్షణాలను పరిశీలించి కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించే ప్రక్రియ ను నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి ఇందిరా నగర్, కుప్పురావు కాలనీ, మార్కండేయ కాలనీ ఏఎన్ఎంలు ఆశాలకు గురువారం మంగళగిరి గణపతి నగర్ లోని ఇందిరానగర్ అర్బన్ ప్రైమరీ ఆరోగ్య కేంద్రం నందు శిక్షణ ఇచ్చారు. అర్బన్ ప్రైమరీ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ పి అనూష ఆధ్వర్యంలో ఎయిమ్స్ డెర్మటాలజీ హెచ్ ఓ డి డాక్టర్ హరిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డాక్టర్ హరిత మాట్లాడుతూ, చర్మంపై తెలుపు, రాగి రంగులో స్పర్శ లేని మచ్చలు ఉన్నా, వెంట్రుకలు రాలిపోతున్నా కుష్టు వ్యాధి లక్షణంగా గుర్తించి ఆసుపత్రికి పంపాలని తెలిపారు. దీనిని ముందస్తుగా గుర్తిస్తే శాశ్వతంగా నివారించవచ్చునని నిర్లక్ష్యం చేస్తే అంగవైకల్యం బారిన పడతారని తెలిపారు. ప్రజలకు కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించాలన్నారు. గతం కంటే బాధితులు తగ్గినప్పటికీ, పలువురిలో లక్షణాలు కనిపిస్తున్నాయని తెలిపారు. వారిని సైతం గుర్తించి చికిత్స అందించగలిగితే కుష్టు వ్యాధి నివారణ రహిత మంగళగిరి లక్ష్యాన్ని సాధించవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ జోసఫ్, మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీమన్నారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

## కోటనందూరు పోలీస్ స్టేషన్ లో వందేమాతరం గేయం 150 సంవత్సరాలు సందర్భంగా దేశభక్తి ప్రతిజ్ఞ కార్యక్రమం..

### ఎస్సై రామకృష్ణ.





కోటనందూరు (అక్షర విజేత) : కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కాకినాడ జిల్లా పోలీసు అధికారి శ్రీ బిందుమాధవ్, ఐ.పి.ఎస్ మార్గదర్శకత్వంలో, పెద్దాపురం సబ్ డివిజన్ డి.ఎస్.పి శ్రీహరి రాజు పర్యవేక్షణలో, తుని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. చెన్నకేశవరావు ఆదేశాల మేరకు, కోటనందూరు పోలీస్ స్టేషన్ లో ఈ రోజు(శుక్రవారం) వందేమాతరం గీతం 150 సంవత్సరాల సందర్భంగా దేశభక్తి ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కోటనందూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ తలారి రామకృష్ణ సిబ్బంది, మరియు స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు “వందేమాతరం” గీతం పాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ స్ఫూర్తిని స్మరించారు. పోలీస్ సిబ్బంది విద్యార్థులకు దేశభక్తి, క్రమశిక్షణ, మరియు సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, “వందేమాతరం గీతం మన స్వాతంత్ర్య సమరయోధులలో దేశభక్తి జ్వాలను రగిలించిన ప్రేరణా గీతం. ప్రతి భారతీయుడు దీనిని గౌరవంగా ఆలపించాలి” అని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు ఉత్సాహంగా ప్రతిజ్ఞ చేస్తూ, దేశభక్తిని గర్వంగా చాటారు.

## కోటనందూరు పోలీస్ స్టేషన్ లో అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు బి2025 కార్యక్రమం....

### భేటీ బచావోబిబిభేటీ పడావో నినాదంతో బాలలలో అవగాహన....

### ఎస్సై రామకృష్ణ.







కోటనందూరు (అక్షర విజేత) : కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరు ఐ సి డి ఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో, “అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు %-% 2025” కార్యక్రమంలో భాగంగా “ బేటీ బచావో %-% బేటీ పడావో ” నినాదంతో, బాలలలో అవగాహన పెంపొందించేందుకు “బాలలకు ఒక రోజు క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమం” కోటనందూరు పోలీస్ స్టేషన్ లో నిర్వహించబడింది. ఈ సందర్భంగా కోటనందూరు పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బాలలకు పోలీసు శాఖ అందించే సేవలు, శాంతి భద్రతల పరిరక్షణ, బాలల రక్షణ, చట్టపరమైన హక్కులు, పోలీసు పాత్ర వంటి అంశాలపై అవగాహన కల్పించబడింది. ఈ కార్యక్రమంలో కే. శ్రీలత (సిడి పిఓ), ఎం శ్రీ కల (ఏసీ డిపిఓ) , కె.శ్రీనివాసరావు (పివో ఇంచార్జ్ డి సి పి యు), ఏ. వేణి శ్రీ (సూపర్వైజర్) హాజరై బాలలకు ప్రేరణాత్మక సందేశాలు అందించారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా బాలల భద్రత, విద్య, సమాన హక్కులు, మరియు పోలీసుల సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశ్యంగా కొనసాగించబడింది.

## రోలుగుంట సూరి చిత్రం సూపర్ హిట్ కావాలని ఆకాక్షించిన యనమల..





కోటనందూరు (అక్షర విజేత) : కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం రోలుగుంట సూరి' చిత్రం సూపర్ హిట్ కావాలని ఆకాక్షించారూ మాజీ ఆర్థిక మంత్రి తెలుగుదేశం దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు. ఇవాళ కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తేటగుంట క్యాంప్ కార్యాలయంలో తపస్వీ ఆర్ట్స్ క్రియేషన్స్ బేనర్ పై నిర్మితమవుతున్న రోలుగుంట సూరి చిత్రం గ్లింప్స్ దర్శకుడు అనిల్ కుమార్ పల్లా, నిర్మాతలు సౌమ్య చాంధనీ పల్లా,ఉరుకూటి తాతారావు,పల్లా సత్యనారాయణ కథానాయకుడు నాగార్జున పల్లా సమక్షంలో యనమల ఆవిష్కరించారు.ఈసందర్భంగా యనమల మాట్లాడుతూ మన ప్రాంత కళాకారులు తెలుగు చలన చిత్రరంగంలో రాణిస్తూ తెలుగు ప్రేక్షకుల ఆదరాభిమానాలు పొందుతున్నారని ఔత్సాహిక కళాకారులను అన్నివిధాలా ప్రోత్సహిస్తామన్నారు.రోలుగుంట సూరి మూవీకి ప్రేక్షకాదరణ లభిస్తుందని యనమల అన్నారు గ్రామీణ నేపథ్యంలో వాస్తవికతకు దగ్గరగా ఈ చిత్రాన్ని నిర్మించిన నిర్మాతలను యనమల అభినందించారు. ఈ చిత్రంలో నటించిన హీరో నాగార్జున పల్లా, హీరోయిన్ ఆధ్యరెడ్డి, ఇతర నటీనటులు మరియు సాంకేతిక నిపుణులకు ఈ చిత్రం మంచి విజయాన్ని అందించి, భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. తక్కువ బడ్జెట్లో మంచి చిత్రాన్ని తీసిన నిర్మాతలకు ఈ సినిమా ఆర్థికంగా మంచి లాభాలు తెచ్చిపెట్టాలని అన్నారు. ప్రేక్షకులందరూ ఈ చిత్రాన్ని థియేటర్లలో చూసి, ఆదరించి, చిత్ర బృందాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిత్ర హీరో నాగార్జున పల్లా, స్థానిక నటులు ఎస్.వి.ఆర్, కరణం ఈశ్వరరావు, ఆదిరాజు, రాయపరెడ్డి శ్రీను, కోనేటి సంతోష్ కుమార్, రంగాల రాజు, కంచి యలమంచిలి తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం గీతానికి 150 ఏండ్లు.....



కోట నందూరు (అక్షర విజేత) : జాతీయ గీతం వందేమాతరం గీతానికి 150 సంవత్సరంలు పూర్తి అయినట్లు తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సామినీడి కృష్ణార్జున అన్నారు. కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం, కోటనందూరు మండలం, కాకరాపల్లి గ్రామంలో వందేమాతరం గీతం 150 సంవత్సరంల కార్యక్రమం కృష్ణార్జున అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి గ్రామ ఉపసర్పంచ్ వాసం నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బంకించంద్ర చటర్జీ రచించిన సంస్కృత గీతం వందేమాతరం అహింస భారత స్వాతంత్ర ఉద్యమంలో రణ నినాదముగా ఉపయోగపడిందని, స్వాతంత్రం వచ్చిన తరువాత ఈ గేయాన్ని జాతీయ గేయంగా భారత ప్రభుత్వం స్వీకరించిందని తెలియజేశారు. ఈ గీతం 1875 నవంబర్ 7న రాయబడిందని బెంగాలీ నవల ఆనందమఠంలో భాగంగా 1882లో మొదటిసారి ప్రచురించబడిందని ఈ సందర్భంగా తెలియజేశారు.

# మేము కూడా టీచర్లమే!



గిరిజన గురుకుల విద్యాసంస్థల్లో పార్ట్‌టైం టీచర్లది కీలకపాత్ర. మాకున్న సబ్జెక్టు పరిజ్ఞానం, అనుభవం, అంకితభావం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నది. ఈ విషయం మీకు నచ్చినా, నచ్చకపోయినా ఒప్పుకోకతప్పదు. అంతేకాదు, ఎన్నో గిరిజన గురుకులాలు పార్ట్‌టైం టీచర్ల వల్లనే నడుస్తున్నాయన్నది వాస్తవం. అయినప్పటికీ, మేం ఎదుర్కొంటున్న సమస్యల గురించి మాట్లాడే అవకాశం కూడా లేకపోతే ఎలా? పోనీ, బయటకి వచ్చి సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నిస్తే 'ఇలాంటి ఒక వ్యవస్థ ఉందా?' అని నోరెళ్లబెడుతున్నారు. రెండు దశాబ్దాలుగా స్వయంప్రతిపత్తి కలిగిన గురుకులంలో కనీస జీతం కూడా లేకుండా ఒక ఉపాధ్యాయ వ్యవస్థ నడుస్తున్నదంటే నమ్మశక్యం కాదు. చాలీచాలని జీతంతో సుమారుగా 1,800 మంది ఉపాధ్యాయులు తమ జీవితాలను నెట్టుకొస్తున్నారన్నది కఠోర సత్యం. రెగ్యులర్ టీచర్లతో పోలిస్తే, పార్ట్‌టైం టీచర్ల జీతాలు చాలా తక్కువ. అంతేకాదు, వారితో పోలిస్తే కనీస వసతులు, వనరులు కూడా అందవు. ఇక్కడ రెగ్యులర్ ఉపాధ్యాయుల జీతం గురించిన ప్రస్తావన తేవడం ఈ రెండు వ్యవస్థల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తెలియజేసేందుకు మాత్రమే. రెగ్యులర్ ఉపాధ్యాయుల్లాగే క్లాస్‌లు చెప్పటం, నైట్ స్టడీ, హాలిడే డ్యూటీ హౌస్‌మాస్టర్, డిప్యూటీ వార్డెన్ తదితర అన్నిరకాల డ్యూటీలు, పరీక్షల నిర్వహణ, హోమ్‌వర్క్ పరిశీలన, ప్రాజెక్టులకు మార్గనిర్దేశం వంటి పనులు చేస్తున్నప్పటికీ పార్ట్‌టైం టీచర్లకు చాలా తక్కువ జీతం అందుతున్నది. కొన్ని విద్యాసంస్థల్లో మా మిత్రులను కనీసం టీచర్లుగా కూడా గుర్తించరు. ఇది ఎంతటి బాధాకరం. విస్మయం కలిగించే ఇంకో విషయం ఏమిటంటే.. సోదర (మైనారిటీ) సొసైటీలో ఉన్న పార్ట్‌టైం టీచర్ల జీతభత్యాలకు, గిరిజన గురుకులంలో ఇస్తున్న జీతాలకు చాలా తేడా ఉంటుంది. 'ఒకే గురుకులం-ఒకే మెనూ' ఉండాలని ఆలోచించే ప్రభుత్వం.. 'ఒకే గురుకులం-ఒకే వేతనం' అంశాన్ని మాత్రం పెడచెవిన పెట్టడం బాధాకరం. విద్యాసంస్థల నిర్ణయ ప్రక్రియలోనూ పార్ట్‌టైం టీచర్లు తరచుగా పాల్గొనలేరు. రెగ్యులర్ టీచర్లతో సమాన అర్హతలు ఉన్నా, సమాన గౌరవం ఇవ్వకుండా చిన్నచూపు చూస్తారు. అంతేకాదు, సమాజంలో అవహేళనలు, ఛీత్కారాలను తట్టుకొని మరీ గిరిపుత్రుల అభ్యున్నతికి పాటుపడుతున్నవారి శ్రమను గుర్తించకపోగా, కనీస జీతం కూడా ఇవ్వకపోవడం విషాదకరం. ఈ అన్యాయాన్ని సరిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఈ వ్యవస్థను గాడిలో పెట్టే బాధ్యత ప్రభుత్వంపైనే ఉన్నది. గురుకులాలన్నీ ఒకే తీరుగా ఉండాలని, ఒకే టైం టేబుల్-ఒకే మెనూ ఉండాలని మాట్లాడే ప్రభుత్వం.. వాటిలో పనిచేసే పార్ట్‌టైం టీచర్లకు ఇచ్చే వేతనాల విషయంలో ఒకే తీరుగా ఉండాలని ఆలోచించకపోవడం బాధాకరం. పార్ట్‌టైం టీచర్లు విద్యావ్యవస్థలో సాధారణంగా కనిపించేవారే కానీ, గుర్తింపు లేని శ్రామికులు. వారి సేవలను గుర్తించడం, వారికి న్యాయం చేయడం, వారి హక్కులను సంరక్షించడం ప్రభుత్వ బాధ్యత. వారికి గౌరవం, ఉద్యోగ భద్రత, సమాన అవకాశాలు కల్పించగలిగితేనే గుణాత్మక విద్య సాధ్యమవుతుంది. కాబట్టి, ప్రభుత్వ పెద్దలు, గిరిజన గురుకులం ఉన్నతాధికారులు ఒక్కసారి మా గురించి ఆలోచించాలి. మా సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తారని కోరుకుంటూ మీకు వినతిపత్రాలు ఇవ్వటం, మీకు మా గోడు వెళ్లబోసుకోవడం తప్ప, ఏమీ చేతగాని, చేవ చచ్చిన అభాగ్య పార్ట్‌టైం టీచర్లుగా పిలవబడే బానిస సమూహం.

## శరీరంలో అధికంగా ఉన్న కొవ్వు కరగాలంటే.. రోజూ వీటిని తీసుకోండి.. త్వరగా ఫలితం వస్తుంది..!



శరీరంలో అధికంగా కొవ్వు చేరడం అనే సమస్య ప్రస్తుతం చాలా మందిని ఇబ్బందులకు గురి చేస్తోంది. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. నూనె పదార్థాలు లేదా జంక్ ఫుడ్‌ను అధికంగా తినడం, మద్యం ఎక్కువగా సేవించడం, శారీరక శ్రమ లేకపోవడం, అతిగా తినడం లేదా ఆలస్యంగా తినడం, రాత్రి పూట సరిగ్గా నిద్రించకపోవడం వంటి అనేక కారణాల వల్ల చాలా మందికి శరీరంలో కొవ్వు అధికంగా చేరుతోంది. దీని వల్ల దీర్ఘకాలంలో అధికంగా బరువు పెరగడంతోపాటు టైప్ 2 డయాబెటిస్ వంటి వ్యాధులు కూడా వస్తున్నాయి. అలాగే రక్త నాళాల్లో కొవ్వు అధికంగా చేరి కొలెస్ట్రాల్, గుండె జబ్బులు కూడా వస్తున్నాయి. కనుక శరీరంలో అధికంగా చేరిన కొవ్వును తగ్గించుకోవాల్సిన అవసరం ఏర్పడుతోంది. అయితే కొవ్వును తగ్గించుకునేందుకు రోజూ వ్యాయామం చేయాల్సి ఉంటుంది. అలాగే ఆహారంలో పలు మార్పులు చేసుకుంటే ఈ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు.

### బీన్స్, ఓట్స్..

శరీరంలోని కొవ్వును కరిగించడంలో బీన్స్ ఎంతగానో సహాయం చేస్తాయి. రోజూ వీటిని ఒక కప్పు మోతాదులో ఉడకబెట్టి తింటుంటే ఫలితం ఉంటుంది. బీన్స్‌ను తినడం వల్ల జీర్ణవ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది కొవ్వును కరిగించేందుకు సహాయం చేస్తుంది. బీన్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. దీని వల్ల కూడా కొవ్వును కరిగించుకోవచ్చు. ఫైబర్ వల్ల కేవలం శరీరంలో ఉన్న కొవ్వు మాత్రమే కాకుండా పొట్ట చుట్టూ ఉన్న కొవ్వు సైతం కరిగిపోతుంది. దీంతో సన్నగా నాజూగ్గా మారుతారు. అధిక బరువు సులభంగా తగ్గిపోతారు. రోజూ ఉదయం అల్పాహారంలో భాగంగా ఓట్స్‌ను తింటుండాలి. ఓట్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. కొవ్వు కరిగేలా చేస్తుంది. అలాగే షుగర్ ఉన్నవారికి ఓట్స్ ఎంతో మేలు చేస్తాయి. రోజూ వీటిని తింటుంటే డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది.

### బ్రోకలీ, బ్రౌన్ రైస్..

శరీరంలోని కొవ్వును కరిగించడంలో బ్రోకలీ కూడా సహాయం చేస్తుంది. ఇందులో విటమిన్లు సి, కె, ఎ, బి6లతోపాటు ఫోలేట్, పొటాషియం తదితర పోషకాలు అధికంగా ఉంటాయి. రోజూ బ్రోకలీని ఒక కప్పు మోతాదులో ఉడకబెట్టి తింటున్నా ఫలితం ఉంటుంది. శరీరంలోని కొవ్వు త్వరగా కరిగిపోతుంది. అలాగే కొవ్వు కరిగి ఆరోగ్యంగా ఉండాలంటే బ్రౌన్ రైస్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇందులో ఉండే ఫైబర్ ఆకలిని నియంత్రిస్తుంది. ఆహారం తక్కువ తినేలా చేస్తుంది. మెటబాలిజంను పెంచుతుంది. దీంతో శరీరంలోని కొవ్వు కరుగుతుంది. రోజూ బ్రౌన్ రైస్‌ను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

### బాదంపప్పు, గ్రీన్ టీ..

కొవ్వు కరిగేందుకు గాను పియర్స్ పండ్లు కూడా ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలోని కొవ్వు నిల్వలపై ప్రభావం చూపిస్తాయి. దీని వల్ల శరీరంలో కొవ్వు చేరదు. బరువు తగ్గుతారు. అలాగే ఈ పండ్లను తింటే రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. ఇక కొవ్వును కరిగించి అధిక బరువును తగ్గించడంలో నిమ్మకాయలు కూడా పనిచేస్తాయి. రోజూ ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కొద్దిగా నిమ్మరసం, తేనె కలిపి ఉదయం పరగడుపునే తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. శరీరంలోని కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. రోజూ బాదంపప్పును గుప్పెడు తీసుకుని నీటిలో నానబెట్టి తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. బాదంపప్పు మనకు అనేక లాభాలను అందిస్తుంది. శరీరంలోని కొవ్వు కరిగేలా చేస్తుంది. ఇక ఇందుకు గాను మనం గ్రీన్ టీని కూడా రోజూ తాగవచ్చు. ఇది శరీరంలోని కొవ్వును గణనీయంగా తగ్గిస్తుంది. అధిక బరువు తగ్గేలా చేస్తుంది. ఇలా ఆయా ఆహారాలను రోజూ తీసుకుంటుంటే శరీరంలోని కొవ్వు ఇట్టే కరిగిపోతుంది. ఆరోగ్యంగా ఉంటారు.

# తెలంగాణను ఆరో వేలు చేసి ఆడించిన్రు



తెలంగాణ, ఆంధ్రకు 1956 దాకా ఉన్న ముఖ్యమంత్రులను పక్కకుతోసి అనూహ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి ముఖ్యమంత్రి అయిన నీలం సంజీవరెడ్డి తెలంగాణ పట్ల ఏనాడూ కనికరం చూపలేదు. విలీనపత్రం మీద సంతకం చేసిన సిరా తడి ఆరకముందే ఒప్పందాల ఉల్లంఘనలు మొదలయ్యాయి. ముఖ్యమంత్రి పీఠం అధిరోహించిన సంజీవరెడ్డి తెలంగాణ శాసనసభ్యుల్లో ఒకరిని ఉపముఖ్యమంత్రిగా నియమించాల్సిఉంది. ముందురోజు దాకా తను ఆంధ్ర రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రిగా అధికారాన్ని అనుభవించి కూడా ఆ పదవి పరిపాలనకు ఏమీ అవసరం లేదని, అది ఆరో వేలు లాంటిదంటూ ఆ ఒప్పందాన్ని ఉల్లంఘించాడు. 1956 నుంచి 1960 దాకా ముఖ్యమంత్రిగా ఉన్న నీలం సంజీవరెడ్డి తన అధికారాన్ని సాగునీరు లేకుండా తెలంగాణను ఎండబెట్టడానికి బాగా ఉపయోగించుకున్నాడు. గోదావరి మీద ఉన్న ఇచ్చంపల్లి, దేవునూరు, పెన్‌గంగ, ప్రాణహిత ప్రాజెక్టులను ఆయన నిలిపివేశాడు. పోచంపాడు పథకాన్ని కుదించి 6 జిల్లాలకు బదులు రెండు జిల్లాలకే సాగునీరు అందేటట్లు డిజైన్ చేశాడు. కుదించిన ప్రాజెక్టు కూడా పూర్తిచేయకుండా తాత్సారం చేశాడు. దాంతో 1959 నుంచి 1969 దాకా ప్రాజెక్టు వ్యయం మూడు రెట్లు పెరిగింది. అంతేకాక కృష్ణా నదీ పరీవాహక ప్రాంత ప్రాజెక్టుల పట్ల కూడా వివక్ష చూపించాడు. విలీనం కంటే ముందే నల్లగొండలో నిర్మించాలనుకున్న ప్రాజెక్టును శంకుస్థాపన చేసిన విజయపురి దగ్గర కాకుండా కిందికి దింపి నందికొండ వద్ద నాగార్జునసాగర్ పేరుతో నిర్మించాడు. ముందు అనుకున్నట్టు ఆ ప్రాజెక్టును ఏలేశ్వరం వద్ద నిర్మించి ఉంటే దశాబ్దాల తరబడి నల్లగొండ వాసులు ఫ్లోరైడ్‌కి బలయ్యేవారు కాదు. సుమారు 10 లక్షల ఎకరాలు నల్లగొండలో సాగయ్యేవి. అంతేకాదు, ఆ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా కూడా తెలంగాణలో లక్ష ఎకరాల సాగు సంగతి వదిలేసి, ఆంధ్రలో లక్షల ఎకరాలకు ఆయకట్టును స్థిరీకరించారు. ఈ మార్పునకు ఆంధ్ర నాయకులకు శకుని సలహాలు ఇచ్చింది కె.ఎల్.రావు అనే ఇంజినీరు. ఆయన నెహ్రూ క్యాబినెట్‌లో నీటిపారుదల శాఖ మంత్రి. ఈ రకంగా గోదావరి, కృష్ణా ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి, వివక్షకు గురికావడం మూలంగా మహబూబ్‌నగర్ నుంచి వలసల పర్వం మొదలైంది. ఈ అన్యాయాలు వ్యవసాయానికి సాగునీటిలోనే కాక, తాగునీరు, ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ జరిగింది. స్థానికత, ముల్కీ నిబంధనలను ఉల్లంఘించి యథేచ్ఛగా సచివాలయం, ఇతర ప్రభు త్వ ఉద్యోగాల్లో, ముఖ్యంగా ఉన్నత స్థాయి ఉద్యోగాలన్నిటిలోనూ ఆంధ్రులను నింపారు. తెలంగాణ వారి సీనియారిటీనీ లెక్క చెయ్యలేదు. వారితో పాటు అంతకుముందు నుంచీ ఉద్యోగా ల్లో ఉండి, నిజాం ప్రభుత్వంలో మంచి జీతాలు తీసుకున్నవారికి కూడా జీతాలు తగ్గించి, కొత్తగా ఉద్యోగాల్లో చేరిన ఆంధ్రులతో వేతనాలు సమం చేశాడు. వారి నిరసనలన్నీ రోదనలే అయ్యాయి. తెలంగాణ శాసనసభ్యుల ప్రశ్నలు, నిరసనలు అధిక మెజారిటీ ఉన్న ఆంధ్ర, సీమ సభ్యుల అరుపులతో అణచివేయబడ్డాయి. ఏ ప్రాంత ఆదాయం ఆ ప్రాంతానికే వెచ్చించాలనే ఒప్పందమే మర్చిపోయారు ఆంధ్ర నాయకులు. నీలం సంజీవరెడ్డి పాలనలో ఇక్కడి ప్రజలకే కాదు, ఆంధ్ర ప్రజానీకానికి కూడా ఏమీ ఒరగలేదు ఆయన వల్ల. 1950 నుంచీ 1982 దాకా వివిధ స్థాయిల్లో అధికారంలో ఉండి కూడా కనీసం వైజాగ్ స్టీల్ ప్లాంట్ స్థాపనకు వారికి సహాయం చేయలేదు. సంజీవరెడ్డి ముఖ్యమంత్రి కాగానే ఆంధ్ర ప్రజలు మురిసిపోయి విజయవాడ నుంచి ఏలూరు రోడ్డు వెళ్లే కూడలిలో అభిమానంగా ఆయన విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. 1970లో ఆంధ్ర ఇంజినీర్లు ప్రతిపాదించిన స్టీల్ ప్లాంట్ ప్రారంభానికి నోచుకోలేదు. నీలం సంజీవరెడ్డి 1982లో భారత రాష్ట్రపతి పదవీ బాధ్యతల నుంచి దిగిపోయే ముందు అదే ఏడాది ఫిబ్రవరిలో ఇతరులు ఆ ప్లాంట్‌ను ప్రారంభించారు. సంజీవరెడ్డి సాయం చేయగలిగినప్పటికీ, ఏమీ చేయలేదన్న కోపంతో ఆంధ్ర ప్రజలు ఆయన విగ్రహాన్ని తవ్వి తీసి రైవ్ కాలువలో విసిరేశారు. దాదాపు 45 ఏండ్లు అధికారంలో ఉన్నా ఆయన వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదు.

రెండో ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్య (1960-1962), మళ్లీ ఒక ఏడాదికి పైగా సంజీవరెడ్డి (1962-1964) ముఖ్యమంత్రులుగా ఉన్నారు. 1964 నుంచి 1971 దాకా కాసు బ్రహ్మానందరెడ్డి, ఆ తర్వాత పి.వి.నరసింహారావు 1971-1973 దాకా అధికారంలో ఉన్నారు. ఆయన తర్వాత జలగం వెంగళరావు 1973-1978 దాకా నాలుగేండ్లు ముఖ్యమంత్రిగా పాలన చేశాడు. తర్వాత మర్రి చెన్నారెడ్డి 1978 నుంచి 1980 దాకా, టంగుటూరి అంజయ్య 1980 నుంచి 1982 దాకా ముఖ్యమంత్రులుగా ఉన్నారు. భవనం వెంకట్రామిరెడ్డి అతి తక్కువ కాలం 1982 ఫిబ్రవరి నుంచి ఆ ఏడాది సెప్టెంబర్ దాకా ఉన్నారు. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి కూడా 1982 సెప్టెంబర్ నుంచి 1983 జనవరి దాకా ముఖ్యమంత్రిగా ఉన్నారు. 1983 జనవరిలో ప్రభంజనం సృష్టించి ముఖ్యమంత్రి అయిన ఎన్టీ రామారావు ఒక్క నెల తప్ప, 1989 సెప్టెంబర్ దాకా తెలుగుదేశం తరఫున ఎన్నికై ముఖ్యమంత్రిగా ఉన్నారు. 1989 నుంచీ మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలో చెన్నారెడ్డి (1989-90), ఎన్.జనార్దన్‌రెడ్డి (1990-92), కోట్ల విజయభాస్కర్‌రెడ్డి (1992-94), మళ్లీ గెలిచిన రామారావు (1994-95), ఆయనను వెన్నుపోటు పొడిచి గద్దె దించిన అల్లుడు నారా చంద్రబాబు నాయుడు (1995-2004), వైఎస్ఆర్ (2004-09), రోశయ్య (2009-10), నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి (2010-14) దాకా ముఖ్యమంత్రులుగా ఉన్నారు. ఇక్కడ రెండు ముఖ్యమైన విషయాలను గమనించాలి. ఒకటి, ఉపముఖ్యమంత్రి పదవి తెలంగాణవారికి రాకుండా శ్రద్ధ తీసుకుని, ఉమ్మడి రాష్ట్రానికి రాయలసీమ నాయకులు 27 ఏండ్ల 10 నెలలు, ఆంధ్ర నాయకులు 23 ఏండ్ల 6 నెలలు ముఖ్యమంత్రులుగా పనిచేసి, తెలంగాణను పీల్చి పిప్పి చేశారు. ఇక్కడి చెరువుల్లో పూడిక తీయకుండా తాంబాళాలుగా మార్చి నదీజలాలు యథేచ్ఛగా ఆంధ్ర ప్రాంతానికి తరలించుకుపోయారు. ఉద్యోగాల్లో వేల సంఖ్యలో ఆంధ్ర, రాయలసీమ వారిని నింపి లక్షల మందిని తెలంగాణకు తరలించారు. ఇక మిగులు నిధుల దోపిడీ యథేచ్ఛగా అందరు ఆంధ్ర ముఖ్యమంత్రులూ చేశారు. ఆంధ్ర నుంచి తెలంగాణకి వచ్చి ఉమ్మడి ఏపీకి సీఎంలుగా చేసినవారి ఆస్తుల లెక్కలు 1956 నవంబర్‌లోనూ, 2014 జూన్‌లోనూ పరిశీలిస్తే, దోపిడీ ఎంత జరిగిందో తెలుస్తుంది.ఇక రెండో విషయం, తెలంగాణ నుంచి ముగ్గురు మాత్రమే ముఖ్యమంత్రులయ్యారు. ప్రాంతాలకు సమన్యాయం జరగకుండా వలస పాలకులు చాలా జాగ్రత్తపడ్డారు. చెన్నారెడ్డి రెండువిడతల ముఖ్యమంత్రి కాలాన్ని కూడా కలిపి తెలంగాణకు చెందిన ముగ్గురు కేవలం 6 ఏండ్ల 3 నెలలు ముఖ్యమంత్రులుగా ఉన్నారు, కాదు ఆంధ్ర నాయకులు ఉండనిచ్చారు. ఏదో ఒక గొడవ చేసి ముగ్గురిని వారి టర్మ్‌లో మూడో వంతు కాకుండానే పదవి నుంచి దింపేశారు. భారతదేశాన్నే పూర్తి కాలం అఖండంగా పాలన చేసిన పి.వి.నరసింహారావు కూడా వారి చతురతకు బలయ్యారు. చెన్నారెడ్డిని దింపడానికి వైఎస్ఆర్ కష్టపడ్డాడు. తమ రాయలసీమ రౌడీలను, గూండాలను రప్పించి పాతబస్తీలో వందలాది మందిని ఊచకోత కోయించి, మత కలహాలు సృష్టించి, చెన్నారెడ్డిని గద్దె దింపేట్టు చేశాడు. చిత్రం ఏమిటంటే.. 1950 నుంచీ ఈ ఆంధ్ర నాయకులు తమ బాగు, అధికారం కోసం బతికారే తప్ప, అటు ఆంధ్ర ప్రజలకు గాని, ఇటు ఆక్రమించిన తెలంగాణ ప్రాంతానికి గాని ఏమీ మేలు చేయలేదు. వారు మాత్రం కుబేరులయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ 57 ఏండ్ల 7 నెలల 1 రోజు పాటు ఆంధ్ర పాలకుల వివక్ష, దోపిడీకి గురై, వారి ఆధిపత్య ధోరణిని భరించాల్సి వచ్చింది. వారు చేసిన ద్రోహపు పనులన్నీ చెప్పడానికి ఒక వ్యాసం చాలదు. పెద్ద గ్రంథమే అవుతుంది. మచ్చుకి కొన్ని చూద్దాం.

1. అధికారం: విలీనం జరిగిన వెంటనే ఉపముఖ్యమంత్రి పదవి తెలంగాణకు ఇవ్వకుండా అధికారం మొత్తం తమ చేతిలో ఉండేటట్టు జాగ్రత్తపడ్డారు వలస పాలకులు. మొదటి రోజు నుంచి జరిగిన ఈ వివక్ష, దోపిడీపై శాసనసభలో తెలంగాణ సభ్యులు చాలాసార్లు ప్రశ్నించారు. చొక్కారావు వంటి వారు సాగునీరు, నదీజలాల గురించి అనేకసార్లు ప్రశ్నించారు. కానీ, తెలంగాణ అభివృద్ధి కోసం 105 మంది స్థానిక సభ్యులు అడిగినప్పుడల్లా వారి మాటను 140 మంది పరాయి ప్రాంత వలసవాదులు చెల్లనిచ్చేవారు కాదు. ఈ పశుబలం పోవాలంటే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడటమే తప్ప, ఇంకేం పరిష్కారం ఉంటుంది?

2. నీళ్లు: పటేల్, పట్వారీ వ్యవస్థను నిర్మూలించి ఆంధ్ర నాయకులు తెలంగాణకు ఒరగబెట్టిందేమీ లేదు. పల్లెల్లో ఉన్న 45 వేల చెరువుల పట్ల శ్రద్ధ తీసుకునేవారు లేకపోయారు. వీటిని పూడికతీయక తాంబాళాల లాగ తయారు చేసి పై నుంచి నీరంతా ఆంధ్రకే పారించుకున్నారు వలస పాలకులు. అక్కడ ఉద్యోగాలు చేసే ఎంఆర్వో, వీఆర్వోలలో కూడా 90 శాతం ఆంధ్రవారే. అందుకే పల్లె, పట్టణ జీవితం ఛిద్రమైంది. హడావుడి నాటకాలే తప్ప, ప్రాజెక్టుల గురించి పట్టించుకోలేదు మంత్రులు, ముఖ్యమంత్రులు. నీటిపారుదల శాఖకు తెలంగాణవారు మంత్రులుగా ఉన్నప్పటికీ, నిర్ణయాలన్నీ ముఖ్యమంత్రుల చేతుల్లోనే, హోంమంత్రి తెలంగాణ వాడున్నా టోపీవాడి నెత్తి మీదబీ లాఠీ ముఖ్యమంత్రి చేతుల్లో. ఇక ప్రత్యేక రాష్ట్రం తప్ప ఈ సమస్యకు పరిష్కారమేదీ?

3. నిధులు: 1956 నవంబర్ 2 నుంచి తెలంగాణ నుంచి ఆంధ్రకు నీళ్లే కాదు, నిధులు కూడా యథేచ్ఛగా పారాయి. వీటి లెక్కలు వచ్చే వ్యాసంలో! ఏ ప్రాంత నిధులు ఆ ప్రాంతానికే అన్న నోళ్లే 'మాకాయుష్షు, మాకారోగ్యం, మాకు ధనం, మీకు రణం' అన్నట్టు ప్రవర్తిస్తే.. ప్రత్యేక రాష్ట్రం కాకుండా పరిష్కారమేదీ?

4. నియామకాలు: విలీనమైనప్పుడు ఆంధ్ర నాయకులు ఉద్యోగ నియామకాలకు ఒప్పుకొన్న నిష్పత్తిని ఎప్పుడూ పాటించలేదు. అంతేకాదు, క్లాస్ 1, 2, 3 ఉద్యోగాలలో 98 శాతం ఆంధ్రవాళ్లకి, క్లాస్ 4 ఉద్యోగాలన్నీ తెలంగాణ వారికే! అంత వివక్ష చూపించిన ఆంధ్ర నాయకుల పాపాలు పండి రాష్ట్రం విడిపోయింది. 1956 నవంబర్ 1 నుంచీ 1968 దాకా లెక్కలేనన్ని అన్యాయాలు, అవినీతి, వివక్ష, అక్రమాలు చూసిన తెలంగాణ ప్రజలకు సహనం నశించింది. 1968 నుంచి 1969 దాకా దాదాపు 10 నెలలు అప్రతిహతంగా సాగిన తొలి ఉద్యమం సుదీర్ఘ ప్రజా శాసనోల్లంఘన ఉద్యమంగా చరిత్ర పుటల్లోకి ఎక్కింది. వివరాలు వచ్చే వ్యాసంలో..

# డొల్ల హామీలు, కల్ల మాటలు!



టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆ మధ్య ఓ టీవీ ఇంటర్వ్యూలో రేవంత్‌రెడ్డిని అగ్రవర్ణ బీసీగా పరిగణిస్తున్నమని చెప్పిన్రు. మరలా ఒక రోజు 'రేవంత్ గౌడ్' అని సంబోధించిన్రు. రేవంత్ ఆప్యాయత చూరగొనాలంటే తన పేరు చివర 'రెడ్డి' తగిలించుకోవాలేమో అధ్యక్షులవారు! ఎంత సులువుగా వారి కులాంతరీకరణ జరిగిపోయిందో, అంతే తేలికగా కోర్టుల ముందు పరువు పోయింది! 'గౌడ్' పిలుపునకు చిద్విలాసంగా నవ్విన రేవంత్‌రెడ్డి, కోర్టులకు పోయి, ఒంటరిగా దుఃఖిస్తున్నరు కాబోలు, ఆయనే ఆ మధ్య కోర్టులపై వ్యాఖ్యానించినట్టు. పైన పేర్కొన్న నా మాటలు మీకు నవ్వు పుట్టిస్తున్నయి కదూ? కారణం నా హాస్యప్రియత్వం కాదు, రేవంత్ అండ్ టీమ్ పరిహాసాస్పద పాలిటిక్స్, ప్రహసనాసక్త పాలన! మహేష్ సారుకు చెప్పండి ఎవరైనా ఓటుకు నోటు కేసులో ఊచలు లెక్కపెట్టినాక%ఔ% 2015 జూలై 2న ఇదే 'రేవంత్ గౌడ్' జైలు నుంచి విడుదలై వస్తూ ఎన్టీఆర్ ఘాట్ దగ్గర చేసిన ప్రసంగంలో ఏమన్నరో గుర్తుచేయండి. 'కల్లు గీసుకునేవాళ్లకు, చెప్పులు కుట్టుకునేవాళ్లకు, ఆలుగడ్డలు అమ్మేవాళ్లకు మంత్రి పదవులు ఇచ్చింది టీడీపీ' అని! దేవేందర్‌గౌడ్, కడియం, తలసానిల గురించి వృత్తుల పేరు పెట్టి మరీ నీచంగా మాట్లాడిన్రు ఆయన. ఇప్పుడు ఆ గట్టునే ఉన్న దానం నాగేందర్‌ను పంజాగుట్ట చౌరస్తాలో బీడీలు అమ్ముకునేవాడని వెకిలిగా మాట్లాడిన్రు. ఇపుడు చెప్పండి ఆయన బీసీ ఎట్లయితడు? అహంకారం అణువణువునా ఉన్న రేవంత్‌రెడ్డి బహుజన వర్గాలకు మేలు చేయగలరని ఎట్లా అనుకుంటరు ఎవరైనా? మొన్న హైకోర్టు దగ్గర పెద్దాయన వి.హనుమంతరావు చాలా బాధపడ్డరు, హైకోర్టు మోసం చేసిందన్నరు. ఆయన గ్రహించాల్సింది రేవంత్‌రెడ్డి మోసకారితనాన్ని. బీసీలనే కాదు, సకల జనాన్ని, చివరికి కాంగ్రెస్ అధిష్ఠానాన్ని సైతం మోసం చేస్తున్నరు రేవంత్‌రెడ్డి. మొన్న హైకోర్టు దగ్గర మంత్రులు కూడా నిందారోపణలకు పరిమితం అయిన్రు తప్ప ఒక్కరికీ సీరియస్‌నెస్ లేదు బీసీల పట్ల! 'రాష్ట్రపతి దగ్గర ఏదైనా బిల్లు మూడు నెలలకు మించి పెండింగ్ ఉంటే, ఆమోదం పొందకున్నా చట్టరూపం దాల్చినట్టే' అని గతంలో సుప్రీంకోర్టు అన్నది కాబట్టి, ఇప్పుడు అది చట్టమే అంటూ పరమ అమాయకత్వం ఒలకబోసిన్రు డిప్యూటీ సీఎం భట్టి. మరి ఇంకేమి సమస్య? కోర్టులను పక్కన పడేయండి. ఇవ్వండి 42 శాతం. ఇవ్వగలరా? ఎందుకీ డొల్ల మాటలు, కల్ల భరోసాలు!

బీసీ నాయకులూ, బీసీ సంఘాలూ, బీసీ మహాజనానికీ ఓ సూచన! కోర్టులను నిందిస్తే ప్రయోజనం లేదు. రాజ్యాంగ స్ఫూర్తి పరిధిలో, హక్కుల పరిరక్షణ కోసం కోర్టులు పనిచేస్తయి. వాటికి భావోద్వేగాలు ఉండవు. బీసీల సమస్య పరిష్కారానికి భావోద్వేగాలు పనిచేయవు. కావాల్సింది కార్యాచరణ. గల్లీలో బంద్‌లు సరిపోవు. ఢిల్లీలో లాబీయింగ్ అవసరం. కాంగ్రెస్-బీజేపీలకు కలిపి తెలంగాణ నుంచి 16 మంది లోక్‌సభ సభ్యులు ఉన్నరు, రాజ్యసభలోనూ ఉన్నరు. ఆ రెండు జాతీయ పార్టీలు పూనుకుంటే చిటికెలో సమస్య పరిష్కారం అవుతుంది. నిజంగా చిత్తశుద్ధి ఉంటే రాహుల్-మోదీలకు ప్రీతిపాత్రుడైన శిష్య పరమాణువు రేవంత్ పూనుకోవాలి. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం వెలగబడుతున్న 1992లోనే 'మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించవద్దు' అని ఇందిరా సాహ్నీ కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఆ విషయం రాహుల్‌గాంధీకి, రేవంత్‌రెడ్డికీ తెలుసు! దేశాన్ని ఎక్కువ కాలం పాలించిన కాంగ్రెస్, బీజేపీలు ఈ విషయాన్ని కోల్డ్ స్టోరేజీలో పెట్టిన్రు. ప్రత్యేక సందర్భాల్లో, ఉదాహరణకు అప్పటి ప్రధాని పీవీ నరసింహారావును ఒప్పించి తమిళనాడు సీఎం జయలలిత తమ రాష్ట్రానికి ప్రత్యేకంగా 69 శాతం రిజర్వేషన్ల కోసం రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌కు సవరణ చేయించుకున్నరు. ఇపుడు అదే పని బీజేపీ-కాంగ్రెస్ కలిస్తే ఒక్క నిమిషంలో చేసేయొచ్చు. ఉత్తుత్తి విమర్శలు, టైం పాస్ ఉద్యమాలు, పనికిరాని ఆవేశాలు, నిందారోపణలు బంద్ చేసి బీసీలకు పనికొచ్చే పని చేయండి రేవంత్‌రెడ్డీ, కిషన్ రెడ్డీ! అప్పుడు కావాలంటే మీ ఇద్దరినీ తమలో కలిపేసుకుంటరు ఆనందంగా బీసీలు! ఏమంటరు మహేష్!? కాంగ్రెస్ నాయకులే అంటే, వారిని మించి అపహాస్యం పండిస్తున్నరు అధికార గణమూ, మీడియా! రిజర్వేషన్ల అంశం కోర్టుల్లో ఉందని తెలిసీ రాష్ట్ర ఎన్నికల సంఘం దూకుడుగా వ్యవహరించింది. పోయిన వారం సుప్రీంకోర్టు 'హైకోర్టులోనే తేల్చుకోండి' అనగానే, తెల్లారే ఉరుకులు పరుగులు పెట్టింది. హైకోర్టు తీర్పు కోసం 8వ తేదీ వరకు ఆగి ఉంటే పరువు దక్కేది. తమ తెంపరితనంతో బీసీ అభ్యర్థులను భ్రమలో ముంచి, వారితో ఖర్చులూ పెట్టించి, చివరికి నట్టేట ముంచేసింది. ఇప్పుడు కూడా అదే తంతు. పరాభవం నుంచి పాఠం నేర్చుకోని రేవంత్‌రెడ్డి%ఔ% జీవో 9, 41, 42లపై హైకోర్టు విధించిన స్టేను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టు తలుపు తట్టాలని ఆలోచిస్తున్నరు. ఇంతలో 50 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలను ఎన్నికల సంఘం నిర్వహించుకోవచ్చని హైకోర్టు అన్నది కాబట్టి, మరలా హడావుడి చేస్తున్నరు. మీరైనా ఆగాలి, రేవంత్ అయినా ఆగాలి హైకోర్టు, సుప్రీంకోర్టు దీనికి ఒక లాజికల్ ఎండ్ ఇచ్చేవరకు! ఊహూ, అంత ఓపిక లేదు, పని జరగాలన్న ఆరాటం లేదు. ఏదో చేస్తున్నామన్న భ్రమల్లో జనాన్ని ఉంచాలి. అదొక్కటే ఎజెండా. ఇప్పుడు బీసీ సంఘాలు ఏం చేయాలి? నింపాదిగా కూర్చొని, ఆలోచించి.. సమస్యకు పరిష్కారం రేవంత్ జీవో 9 కాదు, రాజ్యాంగపు షెడ్యూల్ 9లో ఉన్నదని గ్రహించాలి. కాంగ్రెస్-బీజేపీల మీద ఒత్తిడి తెచ్చి లక్ష్యం సాధించాలి. ఇప్పుడిప్పుడే అర్థమవుతున్నది, రేవంత్‌రెడ్డి ఇచ్చిన 42 శాతం వచ్చేది కాదు, సచ్చేది కాదని. సోనియా, రాహుల్, ఖర్గే, ప్రియాంకలకు అది తెలుసు కాబట్టే, ఢిల్లీలో సీఎం పెట్టిన సభకు వారు పోలేదు. రాష్ట్రంలోనూ జరిగిన ఏ 'కాంగ్రెస్ బీసీ సంబురాల్లో' పాలుపంచుకోలేదు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో కామా లేదు, ఫుల్ స్టాప్ అప్పుడే పెట్టేసిన్రు అని నేను అంటే, అది 'ఫుల్‌స్టాప్ డిక్లరేషన్' అని ప్రజలు అంటే, కేసులు పెడతారా? పెట్టగలరా? కాంగ్రెస్ అధిష్ఠానం పట్టనితనం, రేవంత్ కపటబుద్ధి ఈ సమస్యకు మూలకారణం. ఇప్పటికైనా అన్ని పార్టీల్లోని బీసీలు రేవంత్‌రెడ్డిని నిలదీయాలి. ఇచ్చిన హామీ అమలు చేసేదాకా వదలొద్దు. ఇతర పార్టీలపై నిందలు మాని, చిత్తశుద్ధితో సమస్య పరిష్కారానికి ఢిల్లీ కదలాలి, అందర్నీ కలుపుకుని. లేకపోతే, పదవి నీ ఒలుస్తరు జనం, రాబోయే ఎన్నికల్లో!



# టాక్సిక్ పై అంచనాలను పెంచేసిన రుక్మిణి

ఇదిలా ఉంటే ఈ సినిమాలో కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ ఓ కీలక పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. టాక్సిక్ కోసం రుక్మిణి ఇప్పటికే పలు షెడ్యూల్స్ షూటింగ్ ను కూడా పూర్తి చేశారు.

కన్నడ రాక్ స్టార్ యష్ హీరోగా తెరకెక్కుతున్న టాక్సిక్ మూవీ భారీ స్థాయిలో రూపొందుతున్న విషయం తెలిసిందే. గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ వచ్చే ఏడాది మార్చి 19న రిలీజ్ కానుందని మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేశారు. కానీ రీసెంట్ గా ఈ సినిమా వాయిదా పడుతుందని సోషల్ మీడియాలో వచ్చిన వార్తలు నెట్టింట అందరి దృష్టిని ఆకర్షించాయి. వాయిదా వార్తలపై క్లారిటీ ఇచ్చిన టాక్సిక్ టీమ్ అయితే ఈ వార్తలను ఖండిస్తూ తమ సినిమా కచ్చితంగా మార్చి 19నే రిలీజ్ కానుందని మేకర్స్ చెప్పడంతో టాక్సిక్ రిలీజ్ విషయంలో అందరికీ క్లారిటీ వచ్చింది. ఇదిలా ఉంటే ఈ సినిమాలో కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ ఓ కీలక పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. టాక్సిక్ కోసం రుక్మిణి ఇప్పటికే పలు షెడ్యూల్స్ షూటింగ్ ను కూడా పూర్తి చేశారు. ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజన్ లో పెట్టిన ఎన్టీఆర్..? మునుపెన్నడూ ఇండియన్ సినిమాలో చూడని రీతిలో.. టాక్సిక్ లో రుక్మిణి వసంత్ నటిస్తున్న విషయాన్ని చిత్ర యూనిట్ ఇంకా అధికారికంగా వెల్లడించనప్పటికీ రీసెంట్ గా ఈ విషయమై రుక్మిణి ఓ హింట్ ఇచ్చారు. తాజాగా ఇన్‌స్టాలో ఫ్యాన్స్ తో ఇంటరాక్ట్ అయిన రుక్మిణి టాక్సిక్ మూవీ వర్క్ ఎక్స్‌పీరియెన్స్ ను షేర్ చేసుకోవడంతో పాటూ ఆ సినిమాను తెగ పొగిడేశారు. ఇప్పటివరకు కన్నడ, ఇండియన్ సినిమాలో చూడని విధంగా టాక్సిక్ రూపొందుతుందని, గీతూ ఈ మూవీని చాలా పకడ్బందీగా తెరకెక్కిస్తున్నారని చెప్పుకొచ్చారు. అప్పుడే క్లైమాక్స్ షూట్ ఏంటి జక్కన్న..? సినిమాలో నటించే ఎవరైనా ఇలాంటి వ్యాఖ్యలు చేసినప్పుడు సహజంగానే సగటు చిత్రంపై అంచనాలు పెరుగుతాయి. అందులోనూ రుక్మిణి లాంటి టాలెంటెడ్ నటి ఈ విషయాన్ని చెప్పడంతో టాక్సిక్ లో ఆడియన్స్ ను అంతగా ఎట్రాక్ట్ చేసే విషయమేంటో చూడ్డానికి ఆడియన్స్ చాలా ఎగ్జైటింగ్ గా ఉన్నారు. కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో నయనతార, హుమా ఖురేసి, తారా సుతారియా కీలకపాత్రల్లో నటిస్తుండగా, కెవిఎన్ ప్రొడక్షన్స్ టాక్సిక్ ను భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది.






# పెద్ది వీడియో సాంగ్: చికిరి చికిరి.. చరణ్ స్టెప్పుల కోసం మళ్ళీ మళ్ళీ చూసేలా..

**తాజాగా ఈ సినిమా నుంచి "చికిరి చికిరి" అంటూ సాగే మొదటి లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. మరి ఈ పాట ఆ అంచనాలను అందుకుందా లేదా అనే వివరాల్లోకి వెళితే..**

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వస్తున్న భారీ చిత్రం 'పెద్ది'. ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో ఈ సినిమా ఆల్బమ్‌పై మొదటి నుంచి గై రేంజ్ లో అంచనాలున్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి "చికిరి చికిరి" అంటూ సాగే మొదటి లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. మరి ఈ పాట ఆ అంచనాలను అందుకుందా లేదా అనే వివరాల్లోకి వెళితే.. ఈ పాటను మేకర్స్ రూరల్ బీట్స్, పాన్ వరల్డ్ వైబ్.. అంటూ ఆసక్తికరంగా ప్రమోట్ చేశారు. అంటే, పక్కా పల్లెటూరి సంగీతానికి, అంతర్జాతీయ స్థాయి ఫీల్‌ను జోడించారన్నమాట. ఈ పాట ద్వారా 'పెద్ది' ప్రపంచం ఎంత పచ్చిగా, వాస్తవికంగా ఉండబోతుందో బుచ్చిబాబు ఒక చిన్న జలక్ ఇచ్చారు. పాట వినగానే ఇది రెగ్యులర్ కమర్షియల్ బీట్ కాదని అర్థమవుతుంది. ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజన్ లో పెట్టిన ఎన్టీఆర్..? "ఆ చంద్రుల్లో ముక్క.. జారిందే దీనక్క.. నా ఒళ్ళంతా ఆడిందే తైతక్కా" అంటూ బాలాజీ రాసిన సాహిత్యం చాలా రూటెడ్‌గా, కాస్త వింతగా అనిపిస్తుంది. ఇలాంటి పక్కా జానపద స్టైల్ పాటకు మోహిత్ చౌహాన్ లాంటి సాఫ్ట్, మెలోడీ వాయిస్ ఉన్న సింగర్‌ను ఎంచుకోవడం ఏ.ఆర్. రెహమాన్ చేసిన పెద్ద ప్రయోగం. ఈ పాట వినగా వినగా నచ్చే 'స్లో పాయిజన్' తరహా ట్యూన్‌లా ఉందని మరికొందరు అంటున్నారు. ముఖ్యంగా విజువల్స్ మాత్రం ఫ్యాన్స్‌కు అసలైన ట్రీట్. రామ్ చరణ్ పూర్తి మేకోవర్‌తో, గడ్డం, పొడవాటి జుట్టుతో చాలా రఫ్ అండ్ రస్టిక్ లుక్‌లో కనిపించారు. ముఖ్యంగా జానీ మాస్టర్ కొరియోగ్రఫీకి చరణ్ వేసిన ఎనర్జిటిక్ స్టెప్స్, ఆయన బాడీ లాంగ్వేజ్ పాటను విజువల్‌గా మరో స్థాయికి తీసుకెళ్లాయి. చరణ్ డ్యాన్స్ కోసమే ఈ పాటను మళ్లీ మళ్లీ చూసేలా ఉంది. అప్పుడే క్లైమాక్స్ షూట్ ఏంటి జక్కన్న..? హీరోయిన్ జాన్వీ కపూర్ కూడా పల్లెటూరి గెటప్‌లో, లంగావోణీలో అందంగా కనిపించింది. రత్నవేలు సినిమాటోగ్రఫీ ఆ పల్లెటూరి వాతావరణాన్ని, కొండల నడుమ లొకేషన్లను అద్భుతంగా బంధించింది. రెహమాన్, మోహిత్ చౌహాన్‌లను పియానోతో చూపించిన షాట్స్ పాన్ వరల్డ్ వైబ్‌ను సూచిస్తున్నాయి. ఫైనల్ గా, 'చికిరి చికిరి' పాట.. ఆడియో పరంగా ఒక ప్రయోగం అయితే, విజువల్స్ పరంగా ముఖ్యంగా చరణ్ డ్యాన్స్ ప్రేక్షకులను వెంటనే ఆకట్టుకునేలా ఉంది. ఇక ఈ చిత్రం 2026 మార్చి 27న విడుదల కానుంది.



# ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజన్ లో పెట్టిన ఎన్టీఆర్..?

ప్రశాంత్ నీల్ తో డ్రాగన్ సినిమా చేస్తున్న ఎన్టీఆర్ ఆ సినిమా విషయంలో పర్ఫెక్ట్ ప్లానింగ్ తో వస్తున్నాడని తెలుస్తుంది. ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు. సినిమాకు డ్రాగన్ అనే టైటిల్ దాదాపు కన్ఫర్మ్ అయినట్టే అయితే మేకర్స్ నుంచి అఫీషియల్ అప్డేట్ రావాలి. ఇక ఈ సినిమాలో రుక్మిణి వసంత్ నటించడం సినిమాకు మరో హైలెట్ అయ్యేలా ఉంది. ఈమధ్య సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా సరే రుక్మిణి హడావిడి కనిపిస్తుంది. కాంతారా చాప్టర్ 1 లో ఆమె లుక్స్ అదిరిపోయాయి. అందుకే డ్రాగన్ కి అమ్మడు కలిసి వచ్చే అంశం అయ్యేలా ఉంది. అప్పుడే క్లైమాక్స్ షూట్ ఏంటి జక్కన్న..? ఎన్టీఆర్ ఈ రెండు పార్ట్ లను ఒకేసారి.. ఇక డ్రాగన్ సినిమాను రెండు భాగాలుగా చేస్తారనే టాక్ ఉంది. ఎన్టీఆర్ ఈ రెండు పార్ట్ లను ఒకేసారి ఫినిష్ చేసే ప్లానింగ్ లో ఉన్నారట. ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ ఈ ఇద్దరు చాలా పెద్ద స్కెచ్ తోనే వస్తున్నారట. డ్రాగన్ రెండు భాగాలు చాలా తక్కువ టైంలోనే రిలీజ్ చేసేలా చూస్తున్నారట. ఐతే డ్రాగన్ 2 కోసం తొందరపడుతున్న తారక్ దేవర 2 ని మర్చిపోయాడా ఏంటంటూ సోషల్ మీడియాలో చర్చిస్తున్నారు. కొరటాల శివ డైరెక్షన్ లో దేవర 1 అనుకున్న రేంజ్ సక్సెస్ కాకపోయినా ఓకే అనిపించుకుంది. ఐతే ఇప్పుడు డ్రాగన్ 2 అంటున్నారు.. మరి దేవర 2 పరిస్థితి ఏంటంటూ ఫ్యాన్స్ టెన్షన్ పడుతున్నారు. ఐతే డ్రాగన్ మొదటి రెండు పార్ట్ లకు సంబందించి ఒకేసారి పని పూర్తి చేస్తున్నాడట ఎన్టీఆర్. కేవలం పార్ట్ 1 రిలీజై సూపర్ హిట్ అయితే అదే వేడి మీద ఏమాత్రం లేట్ చేయకుండా డ్రాగన్ 2 వదులుతారట. ఎస్ఎస్ఎంబి 29 నుండీ పృథ్వీరాజ్ ఫస్ట్ లుక్ రిలీజ్! డ్రాగన్ 2 తర్వాతే దేవర 2.. ఐతే దేవర 2 ని డ్రాగన్ 2 తర్వాతే చేసేలా తారక్ ప్లానింగ్ ఉందట. ఈలోగా కొరటాల శివ సినిమాకు సంబందించిన అన్ని పనులను పూర్తి చేసేలా చూస్తున్నారట. దేవర 2 తో ఎలాగైనా ఈసారి ఫ్యాన్స్ అంచనాలకు తగినట్టుగా చేయాలని కొరటాల శివ ఫోకస్ చేస్తున్నారట. డ్రాగన్ 2 వచ్చిన తర్వాత వెంటనే దేవర 2 కూడా సెట్స్ మీదకు తీసుకెళ్లి అది కూడా త్వరగా పూర్తి చేసి రిలీజ్ చేయాలని అనుకుంటున్నారట.

దేవర 2, డ్రాగన్ 2 ఈ రెండు సినిమాలు కూడా ఎన్టీఆర్ ఫ్యాన్స్ కి ఒక స్పెషల్ ట్రీట్ అందిస్తాయని అంటున్నారు. మరి ఈ ప్లానింగ్ లో ఏది ఎప్పుడు ఎలాంటి టర్న్ తీసుకుంటుందో చూడాలి. ప్రశాంత్ నీల్ డ్రాగన్ మాత్రం సలార్ 1 ని మించి ఉండేలా చూస్తున్నారట. ఎన్టీఆర్ కి ఉన్న మాస్ ఛరిష్మాని పర్ఫెక్ట్ గా వాడుకునేలా డైరెక్టర్ ప్లానింగ్ ఉందట. ఈ సినిమాతో కచ్చితంగా బాక్సాఫీస్ లు షేక్ అవుతాయని ఫ్యాన్స్ నమ్మకంగా ఉన్నారు.

# 8 ఏళ్ల నుంచి హిట్టు లేదు.. రష్మిక సినిమా అయినా గట్టెక్కిస్తుందా?



ఇండస్ట్రీలో నిలదొక్కుకోవాలంటే అందం, అభినయం మాత్రమే సరిపోవు, కొంచెం అదృష్టం కూడా కావాలి. ఈ మాట బహుశా నటి అను ఇమ్మాన్యుయేల్‌కు సరిగ్గా సరిపోతుందేమో. చూడగానే ఆకట్టుకునే రూపం, నటనకు అవకాశం ఉన్న పాత్రలు దొరికినా.. ఆమె కెరీర్ ఎందుకో గాడిలో పడలేకపోతోంది. 2016 లో న్యాచురల్ స్టార్ నాని సరసన 'మజ్ను' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది ఈ మలయాళీ బ్యూటీ. ఆ సినిమాలో కిరణ్మయి పాత్రలో చక్కగా నటించి, మొదటి సినిమాతోనే మంచి మార్కులు కొట్టేసింది. ఈమెకు ఇండస్ట్రీలో మంచి భవిష్యత్తు ఉంటుందని అందరూ అనుకున్నారు. ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజన్ లో పెట్టిన ఎన్టీఆర్..? కానీ, 'మజ్ను' తర్వాత ఆమె వేసిన అడుగులు సరైన ఫలితాన్ని ఇవ్వలేదు. 'కిట్టు ఉన్నాడు జాగ్రత్త', 'ఆక్సిజన్' వంటి సినిమాలు నిరాశపరిచాయి. ఆ తర్వాత ఏకంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌తో 'అజ్ఞాతవాసి', స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్‌తో 'నా పేరు సూర్య' లాంటి భారీ అవకాశాలు వచ్చాయి. దురదృష్టవశాత్తూ, ఆ రెండు భారీ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద దారుణంగా ఫ్లాప్ అయ్యాయి. ఆ దెబ్బకు ఆమె కెరీర్ ఒక్కసారిగా వెనకపడింది. ఆ తర్వాత 'శైలజారెడ్డి అల్లుడు' ఫరవాలేదనిపించినా, 'మహా సముద్రం', 'రావణాసుర' వంటి సినిమాలు కూడా ఆమెకు ఏమాత్రం కలిసిరాలేదు. దీంతో ఆమెకు మెయిన్ హీరోయిన్‌గా అవకాశాలు పూర్తిగా తగ్గిపోయాయి. అప్పుడే క్లైమాక్స్ షూట్ ఏంటి జక్కన్న..? ఇలాంటి క్లిష్ట సమయంలో, ఆమె ఇప్పుడు 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో రష్మిక మందన్న టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో, అను ఇమ్మాన్యుయేల్ కీలక పాత్రలో నటించింది. అయితే, ఇది మెయిన్ లీడ్ కాదు, సినిమాలో రెండో ముఖ్యమైన మహిళా పాత్ర అని స్పష్టంగా తెలుస్తోంది. కెరీర్ ఆరంభంలో అగ్ర హీరోల సరసన నటించినా దక్కని విజయం, ఇప్పుడు ఇలా సెకండ్ లీడ్‌గా చేస్తున్న పాత్రతో అయినా వస్తుందో లేదో చూడాలి. ఒక్కోసారి మెయిన్ లీడ్ కంటే.. ఇలాంటి కీలక పాత్రలే నటీనటులకు ఎక్కువ పేరు తెచ్చిపెడతాయి. మరి, 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమా అను ఇమ్మాన్యుయేల్ కెరీర్‌కు ఆశించిన 'సక్సెస్' ఇస్తుందో లేదో తెలియాలంటే మరికొన్ని గంటలు ఆగాల్సిందే.





# మూడు ఐటెం సాంగ్స్.. మార్కెటింగ్ కోసమా? ఫ్లో దెబ్బతీయడానికా?




ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వంలో తెరకెక్కిన థామ సినిమా రీసెంట్ గా ప్రేక్షకుల ముందుకొచ్చి బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లను అందుకుంటోంది. థామాకు మంచి వసూళ్లు దక్కుతున్నప్పటికీ ఆడియన్స్ ఈ సినిమాలోని ఓ విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. థామాలో ఏకంగా మూడు ఐటెం సాంగ్స్ ఉండటంతో ఈ విషయంలో ఒక్కొక్కరు ఒక్కోలా రియాక్ట్ అవుతున్నారు. థామాలో మూడు ఐటెం సాంగ్స్ ఈ సాంగ్స్ మూవీని నెక్ట్స్ లెవెల్ కు తీసుకెళ్లేలా కథకు బూస్టప్ ను ఇచ్చాయా లేదా సినిమాలోని అసలు విషయాన్ని పక్కదోవ పట్టించాయా అనే దిశగా ఇప్పుడు డిస్కషన్స్ జరుగుతున్నాయి. అయితే థామాలో మూడు సాంగ్స్ ను పెట్టిన తన నిర్ణయాన్ని సమర్థించుకుంటూ డైరెక్టర్ ఆదిత్య సర్పోత్దార్, ఆ సాంగ్స్ ను కథను ముందుకు తీసుకెళ్లడానికి ఉపయోగపడే మార్కెటింగ్ ఆస్తులుగా పరిగణించారు. ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజన్ లో పెట్టిన ఎన్టీఆర్..? ఫ్లో ను దెబ్బ తీసేలా పాటలు కానీ ఈ విషయంలో ఎవరూ డైరెక్టర్ తో ఏకీభవించడం లేదు. ఈ పాటల వల్ల సినిమాలోని హార్రర్ కామెడీ రిథమ్ మిస్ అవడంతో పాటూ ఎక్కువగా మ్యూజిక్ వైపే ఫోకస్ వెళ్లిందని ఆడియన్స్ భావిస్తున్నారు. ముంజ్య, స్త్రీ సినిమాల్లో మ్యూజిక్ కూడా కథతో కలిసిపోతుంది కానీ థామాలో సాంగ్స్ అలా కాదని, ఈ పాటలు సినిమా ఫ్లో ను దెబ్బతీశాయని, డైరెక్టర్ తీయాలనుకున్న సూపర్ నేచురల్ కథను ఈ మ్యూజిక్ బలహీనపరిచిందని ఆడియన్స్ అంటున్నారు. థామా మూవీలో బలమైన క్యాస్టింగ్ తో పాటూ మడోక్ హార్రర్ కామెడీ యూనివర్స్ లాంటి వాటితో సంబంధాలున్నప్పటికీ ఈ సినిమా వాటి ముందు వచ్చిన సినిమాల్లాగా ఎలాంటి సంచలనాలు సృష్టించలేకపోయింది. సినిమా మార్కెటింగ్ కోసం సాంగ్స్ ను ఉపయోగించాలనుకోవడంపై డైరెక్టర్ కు ఓ స్పష్టమైన అభిప్రాయమున్నప్పటికీ ఆ సాంగ్స్ మరీ మోతాదుని మించి ఉన్నాయన థామా నిరూపించింది.